పదో తరగతి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్ డా మల్లికార్జున

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం: పదవ తరగతి పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ డా ఎ మల్లికార్జున ఆకస్మికంగా తనిఖీ చేశారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ జిల్లా కేంద్రంలో గల కె డి పి ఎం ప్రభుత్వ పాఠశాల , కోటక్ పాఠశాలల లో జరుగుతున్న పదవ తరగతి పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ పాఠశాలలో పదవ తరగతి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. విద్యార్థుల ఓఎంఆర్ షీట్, పశ్నా పత్రాలను పరిశీలించారు. విద్యార్థులు పరీక్షా సమయాన్ని సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రాల్లో ఎవరు కూడా మొబైల్ ఫోన్ లను తీసుకొని రాకుండా చూడాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును పరిశీలించారు. ఈ పరీక్షల సమయంలో త్రాగునీరు , విద్యుత్ అంతరాయ సమస్యలు లేకుండా చూసి విద్యార్థులకు అసౌకర్యం కలుగకుండా చూడాలని సంభందిత ప్రిన్సిపాళ్లను ఆదేశించారు. తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట డి.ఈ.ఓ. చంద్రకళ , పాఠశాల ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

చేసిన సేవలే గుర్తింపు నిస్తాయి

సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు

విశాలాంధ్ర-పెదగంట్యాడ: విశాఖ ఉక్కు కర్మాగారం లో నాలుగు దశాబ్దాలుగా విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ చేసిన సీపీఐ నాయకులు పల్లేటి పోలయ్య సేవలు అమోఘమని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు అన్నారు. సోమవారం పల్లేటీ పోలయ్య సత్కార కార్యక్రమం పెదగంట్యాడ పోతిన సన్యాసిరావు భవన్ సోమవారం జరిగింది . కార్యక్రమానికి పైడి రాజు ముఖ్య అతిథి గా హాజరై మాట్లాడారు . పల్లెటీ పోలయ్య ఇటు కమ్యూనిస్ట్ పార్టీ లో అటు ఏ ఐ టి యూ సి లో కీలక నేత గా పని చేసి అందరి మన్ననలు పొందారు అని కొనియాడారు .భవిష్యత్ లో పోలయ్య మరింతగా సీపీఐ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా పల్లెటి పోలయ్యను సీపీఐ నాయకులు, కార్య కర్తలు ఘనంగా సత్కరించారు. గాజువాక నియోజక వర్గ సీపీఐ కార్యదర్శి కసి రెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ పల్లేటి పోలయ్య విశాఖ ఉక్కు లో పార్టీ బలోపేతానికి కృషి చేశారని అన్నారు. ఏళ్లెటి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు తాండ్ర కనక రాజు , జి.ఆనంద్ , కె . పోత య్య , అప్పారి విష్ణు మూర్తి , కె.అచ్యుత రావు ,అప్పారావు, మాధవ రావు , ఎస్ .సత్తయ్య ,సోమేష్ . కె .వన జాక్షి తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలపై ఉక్కు పాదం

కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: మాదక ద్రవ్యాలు సాగు చేయడం, రవాణా, అమ్మకాలపై నిఘా పెంచుతూ ఉక్కు పాదం మోపాలని కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. మాదక ద్రవ్యాల నిరోధక శాఖ రూపొందించిన జాయింట్ యాక్షన్ ప్లాన్ అమలుపై సోమవారం కలెక్టరేట్ సమావేశమందిరంలో నిర్వహించిన సమావేశంలో ఆయన జిల్లా పోలీసు సూపరింటెండెంట్ గౌతమి శాలి తో కలిసి పోలీసు, సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల నివారణకు నెలవారీ యాక్షన్‌ప్లాన్ రూపొందించాలన్నారు. జిల్లాలో మాదకద్రవ్యాల వాడకాన్ని పూర్తిగా నిరోధించా లన్నారు. గంజాయి వంటి పంటలు సాగు చేయడం, రవాణా చేయడం నివారణపై పటిష్ట మైన ప్రణాళికను రూపొందిం చాలని సూచించారు. మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వాడకం వల్ల కలిగే అనర్థాలపై, పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలల విద్యార్థులకు అవగాహన కలిగించాలన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం, విక్రయాలను అరికట్టేందుకు ప్రతిచోట్ల ముఖ్యంగా విద్యా సంస్థల గోడల పై టోల్ ఫ్రీ నెంబర్ ప్రదర్శించాలన్నారు. దీనికోసం స్వచ్ఛంద సంస్థల సహకారాన్ని తీసుకోవాలన్నారు. మత్తు కల్గించే పదార్థాలను రవాణా చేసే వారి మీద విక్రయించే షాపులపై నిఘా పెట్టాలన్నారు. ముఖ్యంగా మైనర్లకు మద్యం, పొగాకు, గంజాయి విక్రయించకుండా చర్యలు తీసుకోవా లన్నారు. మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల దుష్పరిణా మాలను వివరిస్తూ, విద్యాసంస్థల్లో హోర్డింగులు, ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలన్నారు. ఫిర్యాదు చేసేందుకు 14500 టోల్ ఫ్రీ నంబర్లను ప్రదర్శించాల న్నారు. మరకద్రవ్యాలు నిరోధానికి మండలస్థాయి గ్రామస్థాయిలో కూడా కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల వాడకం, రవాణా జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే 14500 టోల్ నెంబర్ కి కాల్ చేయాలన్నారు. ఈ నెంబర్ అందరికీ తెలిసేలా ప్రదర్శిం చేలా చర్యలు చేపట్టాలని విద్యాశాఖ అధికా రులకు ఆదేశించారు. రైలు బస్సులలో మత్తు పదార్థాల రవాణా గుర్తించిన వెంటనే ఆర్టీసీ, రైల్వే సిబ్బంది పోలీసు కు సమాచారం ఇవ్వాలని రైల్వే ప్రజా రవాణా సంస్థల అధికారులను ఆదేశించారు. మత్తు పదార్థాలకు బానిసలైన వారిని గుర్చి రిహాబిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో నిర్వహించే పౌర హక్కుల అవగాహన సదస్సుల్లో కూడా ఈ విషయాన్ని ప్రజలందరికీ తెలియ జేయాలన్నారు. పోలీసు సూపరెంటెండెంట్ గౌతమి శాలి మాట్లాడుతూ. మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల విక్రయాల నిఘాపై, రవాణా అరికట్టెందుకు చేపడుతున్న ప్రణాళికలు వివరించారు. మన జిల్లాలో గంజాయి పంటను సమూలంగా నాశనం చేశామని తెలిపారు. పోలీసులు, ప్రత్యేక బృందాలు, ఇంటెలిజెన్స్ వర్గాలు నిరంతరం నిఘాలో ఉన్నారని చెప్పారు. ముఖ్యంగా నర్సీపట్నం గొలిగొండ కేడీపేట మొదలైన చోట్ల ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలి పారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ విజయ్ భాస్కర్, అనకాపల్లి, నర్సీపట్నం రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ అధికారులు చిన్నికృష్ణ, జయరాం, డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ హేమంత్, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రావు, అదనపు ఎస్పీ (క్రైమ్స్) పి.సత్యనారాయణ రావు, డీఎస్పీలు మళ్ల మహేశ్వరరావు, పి. శ్రీనివాసరావు, కె.ప్రవీణ్ కుమార్, జిల్లా సిఐలు, రైల్వే,ఆర్టీసీ పోలీస్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి నాటక పోటీల్లో

ద్వితీయ ఉత్తమ ప్రదర్శనగా 'నిశ్శబ్దమా నీ ఖరీదెంత' నాటిక

విశాలాంధ్ర-విశాఖ సిటీ: ఇటీవల రావులపాలెం లో జరిగిన జాతీయస్థాయి నాటక పోటీల్లో విశాఖ వాసులు రూపొందించిన నిశ్శబ్దమ నీ ఖరీదు ఎంత నాటిక ద్వితీయ ఉత్తమ ప్రదర్శన గా నిలిచింది. రావులపాలెం సి.ఆర్.సి. ఆవరణలో ఉభయ రాష్ట్రాల నలుమూలల నుంచి తరలివచ్చిన కళాకారులు, కళాభిమానులతో మూడు రోజుల పాటు జరిగిన జాతీయ స్థాయి నాటికి పోటీలు అందర్నీ ఎంతగానో అట్టహాసంగా ముగిసాయి . రావులపాలెం సి.ఆర్.సి కాటన్ కళాపరిషత్ నిర్వహించిన 23వ ఉగాది నాటకోత్సవాల్లో విశాఖపట్నంకు చెందిన తెలుగు కళా సమితి ప్రదర్శించిన " నిశ్శబ్దమా నీ ఖరీదెంత ? నాటిక ద్వితీయ ఉత్తమ ప్రదర్శనగా నిలిచింది. సి.ఆర్.సి అధ్యక్షుడు తాడి నాగమోహన్ రెడ్డి, పరిషత్ గౌరవ అధ్యక్షులు, సినీనటులు తనికెళ్ల భరణి చేతుల మీదుగా కళాకారులకు రూ. . 2 లక్షల బహుమతిని అందజేశారు .కాగా ఈ నాటిక నిర్వహణ బాధ్యతలను చేపట్టింది వై.ఎస్ .కే .ఎన్ . స్వామి, రచయిత పి.టి. మాధవ్,దర్శకత్వం చలసాని క్రిష్ణ ప్రసాద్ గ. ఈ నాటికలో వర్రప్రసాద్, హేమ, నాగ భూషణం, కన్నబాబు, రాంబాబు,కుమారి, తదితరులు నటించారు. సంగీతం లీలామోహన్ .అక్రమ సంబంధాల అనర్థాలను తెలియచేస్తూ వాస్తవ సంఘటనల ఆధారంగా వ్రాయబడిన ఈ నాటిక ప్రేక్షకుల ప్రశంశలు అందుకుంది.

కీటకాల నుండి పంటలను రక్షించడంపై అవగాహన

విశాలాంధ్ర -కేకోటపాడు: కీటకాలు నుండి పంటలను రక్షించడంపై శ్రీకాకుళం జిల్లా నైరా వ్యవసాయ కళాశాల విద్యార్థులు రైతులకు అవగాహన కల్పించారు. సోమవారం సింగన్న దొరపాలెం రైతులతో మాట్లాడుతూ రసం పీల్చే పురుగులు ఉధృతిని తగ్గించేందుకు ప్రతి పంట పొలంలోనూ పసుపు జిగురు అట్టలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ పురుగులు ఎక్కువగా బెండ, తీగజాతి కూరగాయలు, వేరుశనగ, వరి పంటపై దాడి చేస్తాయన్నారు. ఎకరాకు నాలుగు చొప్పున పసుపు జిగురు అట్టలను పెట్టడం వలన తెల్లదోమతో పాటు హాని కలిగించే కీటకాల నుండి పంటలను రక్షించుకోవచ్చన్నారు. అలాగే పురుగుమందుల ఖాళీ డబ్బాలను ఎక్కడపడితే అక్కడ వృధాగా పడేయకుండా కాల్చి బూడిద చేయాలన్నారు. అవగాహనలో విద్యార్థులు పుష్ప మంజరి ,ఉమా, స్నేహలత, తేజస్విని రైతులు పాల్గొన్నారు.

మిషన్ వాత్సల్య అనాధ పిల్లల నమోదులో అంగన్వాడీలు

విశాలాంధ్ర-నర్సీపట్నం: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన మిషన్ వాత్సల్య అనాధ పిల్లల గుర్తింపు, నమోదులో అంగన్వాడి వర్కర్లు నిమగ్న మయ్యారు. ఐసిడిఎస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రూరల్ మండలంలోని వేములపూడి-2, వేములపూడి- 5, చిన్న ఉప్పరగూడెం తదితర ప్రాంతాలలో అర్హులైన 18 సంవత్సరాల లోపు పిల్లలకు మిషన్ వాత్సల్య పథకం వర్తింపజేసేందుకు ఆయా కేంద్రాల పరిధిలోని పిల్లల వివరాలను కార్యకర్తలు ఆశాజ్యోతి, దేవి, రేవతి సేకరిస్తున్నారు. తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలు, వివిధ కారణాలతో తల్లి లేదా తండ్రి లను కోల్పోయిన పిల్లలు, బాల్య వివాహ పిల్లలు, హెచ్ఐవి బాదిత,పీడిత పిల్లలు, దివ్యాంగులు వీరందరికీ మిషన్ వాత్సల్య పథకం ద్వారా నెలకు నాలుగు వేలు చొప్పున సాయమందించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. దీనికి అర్హులైన వారి జాబితాలను సేకరించే కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్లు పూర్తిగా నిమగ్నమయ్యారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని అర్హులైన పిల్లలందరికీ అందేలా వారి కుటుంబ సభ్యులు బాధ్యత తీసుకోవాలని అంగన్వాడీ వర్కర్లు వారికి సూచిస్తున్నారు.

ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు



విశాలాంధ్ర -యన్.రాయవరం: మండలంలోని పలు పాఠశాలల్లో పదోతరగతి పరీక్షలు ప్రారంభం అయ్యాయి. మండలంలో ఐదు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. జెడ్పీ హైస్కూల్ కోరుప్రోలు 220 మంది గాను 217, జెడ్పీ హైస్కూల్ దార్లపూడి 243,జెడ్పీ హైస్కూల్ యన్. రాయవరం 250 గాను 248 మంది, ధర్మవరం అగ్రహారం 202గాను 200మంది,తిమ్మాపురం శ్రీ ఆదర్శ పబ్లిక్ స్కూల్ లో 232 గాను 230 మంది అలాగే ప్రైవేటు గా నాలుగురు విద్యార్థులు తెలుగు పరీక్ష రాశారు. ప్రభుత్వం ఆదేశాలు తో పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. ధర్మవరం గ్రామంలో నక్కపల్లి సిఐ వి నారాయణరావు బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించారు. పలు పరీక్ష కేంద్రాలను మండల విద్యాశాఖాధికారి ఎ.ఎస్ఎన్.మూర్తి, ఎస్సై ప్రసాదరావు సందర్శించారు. మండల కేంద్రంలో సోమవారం మధ్యాహ్నం పదవ తరగతి ఓపెన్ పరీక్షలు ప్రారంభం అయ్యాయి.

రక్తదాతలకు సర్టిఫికెట్స్ అందజేత



విశాలాంధ్ర -దుంబ్రిగాడ: రక్తదాతలకు సర్టిఫికెట్స్ లను అందజేయడం జరుగు తుందని స్థానిక ఎంపీడీవో వి. నగేష్ తెలిపారు. ఇటీవల కాలంలో వివిధ శాఖ అధికారులు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో అల్లూరి జిల్లా రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ ఎస్. గంగరాజు సర్టిఫికెట్లను అందజేసియున్నారని, రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు సోమవారం స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో అందజేయడం జరిగింని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని ఇటువంటి సేవా కార్యక్రమానికి ప్రతి ఒక్కరు సహకరించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ ఎస్ గంగరాజు, వైసిపి మండల నాయకులు సింహాచలం, వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జగతా శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర -పాయకరావుపేట: పీసీసీ డెలికేట్, కాపునాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగతా శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలు పాయకరావుపేట పట్టణంలోని పలు ప్రాంతాల్లో, మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద, జాతీయ రహదారి పై జంక్షన్ వద్ద నాయకులు, కుటుంబీకులు, అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జగతా శ్రీనివాస్ ను శాలువా, గజమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం రిక్షా కార్మికులకు దుప్పట్లు, పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జగతా శేషారావు, జగతా శ్రీను, జగతా రమణ, జగతా శ్రీధర్, మధు, పోలవరపు అప్పలరాజు, మోర్త సింహాచలం, వాసు, పల్లా శ్రీను, దావీదు తదితరులు పాల్గొన్నారు.

లై డిటెక్టర్ తో పరీక్షలు నిర్వహిస్తే నిజాలు వాటంతట అవే నిగ్గుతేలుతాయి

విశాలాంధ్ర -సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామివారి నిజరూప దర్శనం (చందనోత్సవం) కు సంబదించిన ఏర్పాట్ల పై ఏ.ఈ.ఓ లు, పాలకమండలి సభ్యులతో ఈ.ఓ(ఇంచార్జ్) వి.త్రినాధరావు, డిఈఓ, దేవాదాయ శాఖ జిల్లా డిసి సుజాత, ఈఈ శ్రీనివాసరాజు సోమవారం కొండపై ఆనంద నిలయం సత్రంలో సమావేశమయ్యారు. నేడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యన్నారాయణ ఈఓ (ఇంచార్జ్) తో పాటు జిల్లా ఇతరశాఖల ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం జరుగనున్నట్లు సమాచారం. అయితే గతనెల అమరావతిలో జరిగిన సమావేశంలో దేవాదాయ శాఖ మంత్రికి, ఈఓ కు ఈ దేవస్థానం కొంతమంది అధికారులు తప్పుడు సమాచారం, స్వలాభ అభిప్రాయాలు వివరించి నట్లు విశ్వశనీయ సమాచారం. ఇలాంటి అధికారులు, సిబ్బంది వలన సింహాచలం దేవస్థానం కు శాశ్వత ఈ. ఓ గా రావాలంటే భయ పడుతున్నారే గానీ పంచగ్రామాల సమస్యకు భయపడి కాదని ఒకవేళ అదికారులు చెప్పిందే నిజం ఉందని మంత్రి, ఈఓ లు అనుకుంటే పొరపాటే అవుతుందని కొంతమంది సిబ్బంది, స్థానికుల్లో గుస గుసలు వినిపిస్తున్నాయి. సింహచలం దేవస్థానం అభివృద్ధి చెందాలంటే ఇక్కడ శాస్వత, పొరుగు సేవలు విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది, స్థానిక విలేఖరులతో సహా అందరికీ అబద్దాలను కనిపెట్టు యంత్రం (లై డిటెక్టర్) తో పరీక్షలు నిర్వహిస్తే నిజాలు వాటంతట అవే బయటకు వస్తాయని సిబ్బంది, స్థానికులు అంటున్నారు.

అనంతగిరి, అరకులలో వన్-వే ద్విభాషా చిత్రం రెగ్యులర్ షూటింగ్

విశాలాంధ్ర -అనంతగిరి: సంగీతా దలాల్, నిహారిక ఛటర్జీ, అర్పితాదాస్, నందిని సింగ్, దేబర్సి ప్రదాన తారాగణంగా మాదక ద్రవ్యాలకు బలవుతున్న యువత వాస్తవ పరిస్థితులకు దర్పణం పట్టేలా వన్‌వే చిత్ర షూటింగ్ అనంతగిరి అరకు ప్రాంతాలలో షూటింగ్ జరుపుకొంటోంది. రీసెర్చ్ మీడియా ఎంటర్ టైన్మెంట్స్ పతాకంపై చైతన్యజంగా, వీస్ వర్మ పాకలపాటి లు నిర్మిస్తున్న ఈ తెలుగు, హిందీ ద్విభాషా చిత్రానికి జాతీయ అంతర్జాతీయ అవార్డు గ్రహీత సురంజన్ దే దర్శకత్వం వహిస్తున్నారు. 20 రోజులుగా ఈ ప్రాంతంలో జరిగిన షెడ్యూల్ తో దాదాపు 80 శాతం టాకీ పూర్తయ్యిందని తదు పరి షెడ్యూల్ ని ఊటీ, నేపాల్‌లలో జరప నున్నామని నిర్మాతలు చైతన్య జంగా, వీస్ వర్మ పాకల పాటి లు తెలిపారు. గంజాయి మొదలు వివిధ మాదకద్రవ్యాలకు యువత ఆకర్షితులు అవుతున్న మూలాల మొదలు దీని వెనుక వున్న డ్రగ్ మాఫియా ఆగడాలను కళ్ళకు కనిపించేలా వాస్తవికతకు దగ్గరగా ఈ చిత్రాన్ని తీర్చిదిద్దుతున్నామని దర్శకులు సురంజన్ అన్నారు. జీవి ప్రశాంత్ రెడ్డి సినిమాటోగ్రాఫర్ గా వ్యవహరిస్తున్న ఈ చిత్రానికి ఎం.ఆనంద్ మేకప్ అందిస్తుండగా అద్దాల వెంకటేష్ ప్రొడక్షన్ ఎగ్జిక్యూటీవ్ గా వ్యవహరిస్తున్నారు.

మహిళలు గ్రంథాలయాలను వినియోగించుకోవాలి

విశాలాంధ్ర -మల్కాపురం: మహిళలు తీరిక సమయాల్లో గ్రంథాలయాలకు వెళ్లాలని, తద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని విశాఖ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ కొండా రమాదేవి అన్నారు. స్థానిక మల్కాపురంలోని పల్లి వీధిలో ఏర్పాటు చేసిన "బుక్ డిపాజిట్ సెంటర్" (బిడిసి) ను ఆమె ప్రారంభిస్తూ- స్థానిక మహిళలు ఏర్పాటు చేసుకున్న ఈ బుక్ డిపాజిట్ సెంటర్ ను ప్రారంభించడం ఆనందదాయకమన్నారు. పుస్తకాలు చదవడం ద్వారా సమాజం పట్ల, వ్యక్తుల పట్ల అవగాహన ఏర్పడుతుందని, ఇది సామాజిక అభివృద్ధిలో ఎంతో ఉపయోగకరమని అన్నారు. కార్యక్రమానికి స్థానిక మహిళా నాయకురాలు శ్రీమతి రేవు జగదాంబ అధ్యక్షత వహించారు. సమావేశంలో గౌరవ అతిథి గా పాల్గొన్న 61 వ వార్డు వైసీపీ అధ్యక్షులు డిపో సత్యనా రాయణ మాట్లాడుతూ- బుక్ డిపాజిట్ సెంటర్ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో మల్కాపురం ప్రకాష్‌నగర్‌లోని శాఖా గ్రంధాలయ అధికారి అజయ్ కుమార్, ప్రముఖ న్యాయవాది జి.కె.వి. రాజు, ప్రముఖ కార్మిక నాయకులు బి. సత్యానందం, జిల్లా జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి. ఎస్.భాగ్యలక్ష్మి, స్థానిక మహిళా సంఘాల రిసోర్స్ పర్సన్ నిర్మల, బుక్‌సెంటర్ గ్రంథాలయాధికారి రాఘవ, స్థానిక మహిళా సంఘాల నాయకులు పాల్గొన్నారు. సమావేశాన్ని భాగ్యలక్ష్మి సమన్వయ పరిచారు.

ప్రభుత్వస్కూల్ ఆయా,స్విపర్స్ కు కనీస వేతనం 21వేలు ఇవ్వాలి: ఏఐటీయూసీ

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: స్వచ్ఛ భారత్‌లో భాగంగా ఏ.పి.లో ప్రభుత్వ పాఠశాల ఆవరణములు, టాయిలేట్లను పరిశుభ్రంగా వుంచడానికి ఆయాలను నియమించారు. వీరికి ప్రభుత్వము రూ.6 వేలు వేతనం ఇస్తుంది. వీరిని ప్రభుత్వం ఆయాలుగా సంభోదిస్తుంది. కాని వీరు చేసే పని పారిశుధ్య కార్మికులు చేసే పని కంటే ఎక్కువ చేస్తున్నారు. ఆయాలు అంటే చిన్న పిల్లలకు అన్నం తినిపించి వారి ఆలనా పాలనా చూసే వారు. కాని ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఆయాలను పారిశుధ్య ప్రభుత్వము వీరిని పారిశుద్ధ కార్మికులుగా గుర్తించి పారిశుధ్య కార్మికులకు వర్తించే జి.ఓ. లను వర్తింపజేసి రూ.21వేల వేతనం చెల్లించాలని ఏపీ ప్రభుత్వ స్కూల్ ఆయా &స్విపర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)జిల్లా కన్వీనర్ కోన లక్ష్మణ డిమాండ్ చేశారు. సంఘం రాష్ట్ర సమితి పిలుపు మేరుకు లక్ష్మణ, వాయిబోయిన. శేఖర్ తో కలిసి స్థానిక ఆర్. డి. వో చిన్ని కృష్ణ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. స్కూల్ లో 100 మందికి పైగా విద్యార్థులు వున్న పాఠశాలలో అదనంగా ఇంకొక ఆయాను తీసుకోవాలి. స్కూలు మెర్జ్ ప్రక్రియలో తొలగించబడిన ఆయాలను మరొక చోటఉద్యోగం ఇవ్వాలని పెండింగ్లో వున్న పాత వేతనాలు వెంటనే విడుదల చేయాలని, స్కూల్ మెర్జ్ ప్రక్రియలో భాగంగ ఇంకొక చోట స్కూలు ఆయాలకు విధులు ఏర్పాటు చేయాలి. 108 జి.ఓ. ప్రకారము రూ.11,500/- వేతనం ఇవ్వాలి, ఉద్యోగ భద్రత కల్పించాలి. గుర్తింపు కార్డు ఇవ్వాలి. పి.యఫ్. ఇ.యస్.ఐ.ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి. సుప్రీం కోర్టు నిబంధనల ప్రకారము సమాన పనికి సమాన వేతనము లేక రూ.26,000/- కనీస వేతనము ఇవ్వాలి. నీటి సౌకర్యము లేని చోట నీటి సౌకర్యము కల్పించాలి. నాడు - నేడు పనుల నుండి విముక్తి కల్పించాలని డిమాండ్ చేశారు కార్యక్రమం లో వాయి బోయిన. శేఖర్, బిలిజి. ప్రసాద్ పాల్గొన్నారు.

తమకు న్యాయం చేయాలి : కొవ్వాడ రైతులు

విశాలాంధ్ర-పద్మనాభం : విశాఖ జిల్లా పద్మనాభం మండలం గంధవరంలో ల్యాండ్ పులింగ్ ద్వారా ప్రభుత్వం రైతుల నుంచి ప్రభుత్వం తీసుకున్న భూములకు పరిహారంగా ఇస్తామన్న స్థలాల గాని ,మరే ఇతర పరిహారం గానీ ఇవ్వకుండా తమను రోడ్డు పాలులు చేసిన వైసిపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ.. తమకు న్యాయం చేయాలని కోరుతూ పద్మనాభం తహశీల్దారు కు మరియు స్థానిక ఎంపీపీ కు వినతిపత్రం అందజేసిన కొవ్వాడ రైతులు. దీనిపై సమగ్ర విచారణ జరిపి తమకు పరిహారం ఇప్పించాలని కోరుతూ,సోమవారం విశాఖపట్నం కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన రైతులు కాగా దీనిపై మండలంలో బాధితులు ఇప్పటికే చాలాసార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ సమస్య ఎక్కడిది అక్కడే ఉంది తప్ప పరిష్కారానికి అధికారులు ఇంకా తీసుకురాకపోవడం గమనార్హం.

పది పరీక్షల్లో మొదటి రోజు 11 మంది గైర్హాజర్

విశాలాంధ్ర ముంచింగిపుట్టు: మండల కేంద్రంలో గల ఏ, బి సెంటర్ తో పాటు జోలపుట్ జిల్లాపరిషత్ పాఠశాల సెంటర్లో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు మొదటి రోజు 11 మంది గైహాజర్ మొదటిరోజు ప్రశాంతంగా ముగిసింది పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో 458 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా బాలికల పాఠశాల సెంటర్ 1 లో 3 బాలుర పాఠశాల లో 2 జోలపుట్ పాఠశాలలో 11 మంది చొప్పున వివిధ కారణాల వల్ల మొదటి రోజు పరీక్షలకు హాజరు కాలేదు,పదో తరగతి పబ్లిక్ పరీక్షలు మొదటి రోజు 442 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు,మొదటిరోజు పదో తరగతి పబ్లిక్ పరీక్షలు పోలీసుల బందోబస్తు నడుమ ప్రశాంతంగా ముగిసింది.

అసత్య ఆరోపణలు చేయడం తగదు

విశాలాంధ్ర -పాడేరు: రాష్ట్రంలో నిరుద్యోగులను నిలువునా ముంచినట్లు అసత్య ఆరోపణలు చేయడం గిడ్డి ఈశ్వరికి తగదా న్నారు. సోమవారం స్థానిక విలేకరులతో వైసీపీ నాయకులు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో గ్రామ, వార్డు సచివాలయ, వాలంటీర్ వ్యవస్థ ఏర్పాటు చేసి సుమారుగా నాలుగు లక్షల ఉద్యోగాలను నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు భర్తీ చేయడం జరిగిందన్నారు. గతంలో పెండింగ్ లో ఉన్నా ప్రత్యేక డిఎస్సిలో అర్హతలు సాధించిన ఉపాధ్యాయ పోస్టులనియామకాలు, అదే విధంగా వైద్య శాఖలో ఖాళీలు భర్తీలు చేశారాని, ఇవన్నీ మీ కంటికి కనిపించటం లేదని ప్రశ్నించారు. కళ్ళ ముందు కనిపిస్తున్నా వాస్తవాలను, అవస్థవాలుగా చిత్రికరించి, అడ్డమైన ఆరోపణలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాడేరు ఏఎమ్ సి ఛైర్మన్ కూతంగి సూరిబాబు, మండల అధ్యక్షుడు సీదరి రాంబాబు, మాజీ ఎంపీపీ సీదరి మంగ్లన్న, ఎంపీటీసీ లకే రామకృష్ణ పాత్రుడు, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ప్రారంభమైన పది పరీక్షలు

విశాలాంధ్ర -యలమంచిలి: పట్టణంలో, మండల పరిధిలో సోమవారం నాడు పది పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమ య్యాయి. పట్టణ వ్యాప్తంగా 822 మంది విధ్యార్థులకు గాను 4 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షా సమయానికంటే ముందే విధ్యార్థులు కేంద్రాలకు చేరుకున్నారు. విద్యార్థులతో పరీక్షా కేంద్రాల వద్ద సందడి కనిపించింది. మొదటి రోజు అన్ని పరీక్షా కేంద్రాలలో 9 మంది గైర్హాజరైనట్లు ఎమ్ ఈ ఓ విశ్వనాథం తెలిపారు.అలాగే సోమవారం ఓపెన్ స్కూల్ పరీక్షలు ప్రారంభంకాగా కొత్తపేట ప్రభుత్వ పాఠశాల,జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో మధ్యాహ్నం 2 గం.ల నుంచి 5 గం.ల వరకు పరీక్షలు నిర్వహించారు.

ఆనందపురం: ఆనందపురం మండలంలో ఐదు పరీక్ష కేంద్రాల్లో సోమవారం 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి.

ఈనెల 3 నుండి 18వ తేదీ వరకు జరగనున్న పదవ తరగతి పరీక్షలకు మండలంలోని 11 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు కేజీబీవీ తో పాటు పలు ప్రైవేట్ పాఠశాలలు 1058 విద్యార్థుల కోసం మండల కేంద్రమైన ఆనందపురం హైస్కూల్లో ఏ, బి సెంటర్లు, సొంత్యము, బోయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పెద్దిపాలెం నారాయణ పాఠశాలలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ పరీక్షా కేంద్రాల వద్ద ఉదయం 8 గంటల నుండి విద్యార్థులువారి తల్లిదండ్రులతో సందడి వాతావరణం నెలకొంది. పరీక్షలు ఉదయం 9:30 నుండి ప్రారంభం అవడంతో విద్యార్థులను ఉదయం8.45 నుండి పరీక్షా కేంద్రాల్లో అనుమతించారు. 1058 విద్యార్థులకు గాను 7 విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదని1051 మంది విద్యార్థులు పరీక్ష వ్రాసినట్లు ఎంఈఓ అమృత బాలమణి తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగే విధంగా సీఐ రామచంద్ర రావు ఆధ్వర్యంలో ఎస్సైలు సిబ్బంది కట్టుదిట్టమైన పటిష్టమైన చర్యలు చేపట్టారు.

బాలల హక్కుల పరిరక్షణా చర్యలు భేష్

జాతీయ బాలల హక్కుల కమీషన్ సభ్యులు డాక్టర్ ఆర్.జి ఆనంద్

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం: జిల్లాలో బాలల హక్కుల పరిరక్షణకు తీసుకున్న చర్యలు అభినందనీయమని, నేషనల్ కౌన్సిల్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ (ఎన్సిపిసిఆర్) సభ్యులు డాక్టర్ ఆర్.జి.ఆనంద్ అన్నారు. సోమవారం జిల్లా పర్యటనకు వచ్చిన ఆయనకు కలెక్టరేట్ వద్ద జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున స్వాగతం పలికారు. అనంతరం కలక్టరేట్ సమావేశ మందిరంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో బాలల హక్కుల పరిరక్షణకు తీసుకున్న చర్యలను వివరించారు. బాల్య వివాహాల నిర్మూలనపై దృష్టి పెట్టామని, దీనిపై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. బాల్యవివాహాలకు సిద్దపడిన తల్లితండ్రులకు అవగాహన కల్పించి, వాటిని ఆపివేయిస్తున్నామని అన్నారు. ముఖ్యంగా బాలికా విద్యకు ప్రాధాన్యత ఇస్తూ, బాలురతో సమానంగా బాలికలు కూడా డిగ్రీ లేదా ఇతర ఉన్నత చదువులు చదివేలా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. నేషనల్ కౌన్సిల్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ చైర్ పర్సన్ ప్రియాంక్ కనూంగొ ఆదేశాలతో 5 రాష్ట్రాలలో తమిల్ నాడు, పుదుచెర్రి, కేరళ, ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ లో పర్యవేక్షించడం జరుగుతుం దన్నారు. ఎన్సిపిసిఆర్ కనుగొన్న మాసి యాప్ ను వినియోగంలో తీసుకువచ్చి త్వరగా తనిఖీలు చేయాలన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చాలా రకాల కొత్త పథకాలను ప్రవేశ పెడుతున్నారని, అదే విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పథకాలను అమలు చేయడం చాలా బాగుందన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ శ్రీనివాసమూర్తి, మాతా శిశు సంక్షేమ శాఖ పిడి వెంకటేశ్వరి, ఐ సి డి ఎస్ సిబ్బంది, డి సి పి తదితరులు పాల్గొన్నారు.

pnb Housing Finance Limited
Ghar Ki Baat

అనుబంధం-4-ఎ
స్థిర ఆస్తి(లు) యొక్క ఇ-వేలం బహిరంగ అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 8(6)తో చదివే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 కింద స్థిర ఆస్తుల విక్రయం కొరకు ఇ-వేలం-అమ్మకం ప్రకటన

రిజిస్టర్డ్ ఆఫీస్: - 9 వ అంతస్తు, అంత్రిక్ష్ భవన్, 22 కస్తూర్బా గాంధీ మార్గ్, న్యూఢిల్లీ - 110001, ఫోన్లు: -011-23357171, 23357172, 23705414, వెబ్: - www.pnbhousing.com
పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, సవిత ఎడిఫైస్, 2వ అంతస్తు, సంపత్ వినాయక టెంపుల్ రోడ్, అలెన్ సోలీ షోరూమ్ పైన, విశాఖపట్నం - 530003

[illegible]

వ. సం.	లోన్ నం, రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/హామీదారు(లు)/ చట్టబద్ధవారసుల పేరు (ఎ)	డిమాండ్ చేసిన మొత్తం & తేదీ (బి)	స్వాధీనత స్వభావం (సి)	తనఖాపెట్టిన ఆస్తుల వివరణ (డి)	రిజర్వు ధర (ఆర్‌పి) (ఇ)	ఇఎండి (ఆర్‌పిలో 10%) (ఎఫ్)	బిడ్ సమర్పణకు చివరి తేదీ (జి)	బిడ్ పెంపుదల రేటు (హెచ్)	తనిఖీ తేదీ & సమయం (ఐ)	వేలం తేదీ & సమయం (జే)	తెలిసిన రుణభారాలు/కోర్టు కేసు ఏదైనా (కె)
1.	HOU/VSKP/ 0119/636238 "తెలగాని శ్రీనివాస్, టి ఎస్ వి ఎస్ మహాలక్ష్మి, శ్రీ లక్ష్మి ఇంటర్నెట్ కేఫ్"	రూ. 4,57,052.31 తేదీ: 14-06-2022	భౌతిక స్వాధీనత	[illegible] సర్వే నం.లు 55/1బి, 55/10, 55/12, 57/12బి, 57/13బి, 57/14బి, 57/15బి, 57/16బి, 57/17బి, 57/18బి, 57/19, 57/20, 60/2బి, 60/4బి, 60/5బి, 60/7బి, 60/8, 60/9, 63/4బి, 63/5, 63/6 & 63/7 ద్వారా వ్యాపించిన, ఎల్.పి.నం.87/2017, తేదీ: 30-08-2017 ద్వారా వుడా ఆమోదించిన [illegible] బ్లాక్-బి, లో 90 చదరపు గజాలు(లేదా 75.251 చదరపు మీటర్లు) ప్లాట్ నం.46 [illegible] ఫ్లాట్ నం.51 భాగం, దక్షిణం: ప్లాట్ నం.45, పడమర: 30 అడుగుల లేఅవుట్ రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నం.47, కొలతలు:- తూర్పు: 18 అడుగులు (లేదా) 5.486 మీటర్లు, దక్షిణం: 45 అడుగులు (లేదా) 13.716 మీటర్లు, విస్తీర్ణం: 90 చదరపు గజాలు.	రూ. 4,59,000/-	రూ. 45,900/-	తేదీ: 05/05/2023 సమయం: ఉ.10.00 గం. నుంచి సా.5.30 గం.	10 వేల రూపాయలు	తేదీ: 29-04-2023 సమయం: ఉ.10.00 గం. నుంచి సా.5.30 గం.లు	08-05-2023 ఉ.11.00 గం. నుండి మ.2.30 గం.లు	నిల్

[illegible]

తేదీ: 04.04.2023, ప్రదేశం: విశాఖపట్నం | సం/- అధీకృత అధికారి, ఎం/ఎస్. పీఎన్‌బీ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

చాపరాతిపాలెంలో వ్యక్తి హత్య

పరారీలో నిందితుడు

విశాలాంధ్ర-జి.కే.వీధి: అల్లూరి సీతా రామ రాజు జిల్లా గూడెంకొత్త వీధి మండలం పెద వలస పంచాయతీ చాపరాతి పాలెం గ్రామంలో ఉత్తరప్రదేశ్ కు చెందిన 11 మంది ఎయిర్‌టెల్ సెల్ టవర్ నిర్మాణం నకు ఫిబ్రవరి 5వ తేదీన వచ్చారు. సోమవారం రాత్రి 2 గంటల సమయంలో ర్షుపేష్ బబ్లు (చంపినవ్యక్తి) బాతుర్షుమ్ కు వెళ్ళటానికి గొడ్డలి పట్టుకొని లేచాడు.ఆ సమయంలో సంతోష్ కుమార్ (చనిపోయిన వ్యక్తి) ర్షుపెష్ బబ్లు నుండి గొడ్డలి తీసుకునే ప్రయత్నం చేయడంతో కోపోద్రిక్తుడైన రూపేష్ సంతోష్ కుమార్ ను నరికి చంపాడు. ఉదయం పోలీస్‌స్టేషన్ నుంచి చాపరాతిపాలెంలో ఎయిర్టెల్ నిర్మాణం చేస్తున్నటువంటి టవర్ నిర్మాణ కార్మికుడును చంపేశాడు అని రిపోర్ట్ రాగా తాము ఇక్కడికి వచ్చి ఆ విషయాన్ని పరిశీలిస్తే ఉత్తరప్రదేశ్ ఝాన్సీ జిల్లా నుంచి 11 మంది ఈ టవర్ నిర్మాణమునకు వచ్చారని, మానసికంగా ఇబ్బంది పడే రూపేష్ బబ్లూ, ఇప్పుడు మందులు తీసుకొని బాగానే ఉంటూ, అకస్మాత్తుగా (ర్షుపెష్ బబ్లు) అతను నిన్న రాత్రి గొడ్డలి పట్టుకుని తిరుగుతుంటే వాళ్లకు వరుసకు అన్నయ్య అయినటువంటి సంతోష్ కుమార్ (చనిపోయిన వ్యక్తి) ర్షుపెష్ బబ్లు దగ్గర గొడ్డలి తీసుకునే ప్రయత్నం చేయగా సంతోష్ కుమార్ కింద పడిపోగా ఒక్కసారి రూపేష్ బబ్లు అనే మానసిక వ్యాధిగ్రస్తుడు సంతోష్ కుమార్ ను గొడ్డలి తొ నరకగా అతను అక్కడికక్కడే చనిపోయాడు. సంఘటనకు స్థలానికి వచ్చి చూసి దర్యాప్తు చేస్తున్నామని, నిందితుడు ర్షుపెష్ బబ్లు పరారీలో ఉన్నాడని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జీకే వీధి సీఐ అశోక్ కుమార్ తెలిపారు.

తెలుగు పరీక్ష పత్రం బదులు హిందీ, ఉర్దూ పేపర్లు

ఆయోమయంలో విద్యార్థులు

విశాలాంధ్ర-రాజవొమ్మంగి: సోమవారం మొదలైన 10వ తరగతి పరీక్షలో తెలుగు పరీక్షపత్రం బదులుగా హిందీ,ఉర్దూ భాషలో పరీక్ష పత్రాలు రావడంతో పేపర్లు అందుకొన్న విద్యార్థులు ఆయోమాయనికి గురైయ్యారు, స్థానిక గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో ఒకరికి తెలుగు బదులు హిందీ పేపర్ రాగా, జిల్లా పరిషత్ హైస్కూల్ లో ఒకరికి ఉర్దూ పేపర్ వచ్చింది,దీంతో విద్యార్థులు ఏమి రాయాలో తెలియ అయోమయంలో ఉండిపోయారు, దీంతో స్పందించిన ఉపాద్యాయులు ఉర్దూ పేపరును తెలుగు లోకి అనువదించి ఇచ్చారు, హిందీ పేపరు వచ్చిన విద్యార్థికి ఎటువంటి అవకాశం కల్పించలేదు, దీనిపై స్థానిక ఎంఈఓ వివరణ కోరగా ఉపాద్యాయుడులు విద్యార్థుల వివరాలు నమోదులో జరిగిన తప్పిదాలుగా తెలిపారు,ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు.

దేవీపట్నం: రంపచోడవరం డివిజన్ ఏజెన్సీ మండలాల్లో పది పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభం అయినా రాజఓమ్మంగి మండలంలో పది పరీక్షల్లో కొంత గందరగోళం నెలకొంది తొలి రోజు తెలుగు ప్రశ్న పత్రం కు బదులు హిందీ ఉర్దూ పేపర్ లు పిల్లలకు ఇవ్వటం తో విద్యార్థులు అయోమయం కు గురయ్యారు. అల్లూరి సీతారామ రాజు జిల్లా దేవీ పట్నం మండలం మునిని గుంట గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రం గా సోమవారం నుంచి పది పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమైయ్యాయి. కొత్తవీధి ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల ఇందుకూరుపేట జెడ్పీ ఉన్నత పాఠశాల దేవీపట్నం జెడ్పీ ఉన్నత పాఠశాల మునినిగుంట ఆశ్రమ బాలికల పాఠశాల కె యర్రంపాలెం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలకు చెందిన 210మంది రెగ్యులర్ విద్యార్థినీ విద్యార్థులతో పాటు పదిమంది ప్రయి వేట్ విద్యార్థులు కలిపి మొత్తం 220మంది పరీక్ష లకు హాజరైనట్లు అడిషనల్ చీఫ్ సూపరింటెంట్ డి కిరణ్ బాబు తెలిపారు.

ఘనంగా స్వామి వారి చక్ర స్నానం, వసంతోత్సవం

విశాలాంధ్ర-వి.ఆర్.పురం: రెండవ భద్రాద్రిగా పేరుగాంచిన మండలం లోని శ్రీరామగిరి గ్రామంలో వెలసి యున్న శ్రీ సుందర సీతారామచంద్ర స్వామి వారి తిరుకళ్యాణ మహో త్సవంలో భాగంగా 5వ రోజు స్వామి వారికి చక్ర స్నానం, వసంతోత్సవం సోమవారం. ఘనంగా నిర్వహించారు. శ్రీ సుందర సీతారామచంద్ర స్వామి వారి ఉత్సవ విగ్రహాలను గుట్టపై గుడి నుండి మంగళ వాయిద్యాలతో, భక్తజన సందోహం మధ్య గ్రామ పురవీధులలో ఊరేగింపుగా స్వామివారి కల్యాణ మండపానికి తీసుకొని వచ్చి ప్రధాన అర్చకులు పురు పురుషోత్తమ చార్యులు నమ్మల్ ఆచార్యులు వేద మంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చక్రస్థానం, అనంతరం వసంతోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ జూనియర్ అసిస్టెంట్ సాయిబాబు ఆలయ చైర్మన్ రేవు బాలరాజు స్థానిక ప్రజలు ప్రజా ప్రతినిధులు సర్పంచ్ సంతోష్ కుమార్ ఉప సర్పంచ్ కె దుర్గారావు ఉత్సవ కమిటీ జీడిపప్పు ఎంపిటిసి వాళ్ళ వెంకటేశ్వర రెడ్డి ఆలయ కమిటీ మెంబర్ కమ్మచిప్పు చిన్న వెంకటేశ్వర్లు మాజీ ఉపసర్పంచ్ గుండిపూడి లక్ష్మణరావు ఆత్మకూరు కాంతారావు నాల్లరవూ లక్ష్మణరావు మాసిన పోసిబాబు వాహన కార్లు భక్తులు పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు

ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

విశాలాంధ్ర-కే కోటపాడు : సోమవారం నుండి ప్రారంభమైన పదవ తరగతి వరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. మండలంలోని ఎనిమిది జిల్లా పరిషత్ హై స్కూల్స్ ఉండగా కె కోటపాడు లో రెండు ఏ కోడూరులో ఒకటి పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. మొత్తం 528 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా ఐదుగురు విద్యార్థులు హాజరు కాలేదని ఎంఈఓ మధుమూర్తి తెలిపారు.

శంకులమిద్దె గ్రామంలో భూసర్వే ప్రారంభం



విశాలాంధ్ర-జి.మాడుగుల: మండలం పెదలువ్వాసింగి పంచాయితీ శంకులమిద్దె గ్రామంలో ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్. జగన్ మోహన్‌రెడ్డి ప్రతిష్టహాత్మాకంగా నిర్వహిస్తున్న భూ సర్వే కార్యక్రమంలో భాగంగా గౌరవ అల్లూరిసితారామరాజు జిల్లా అధ్యక్షురాలు గౌరవ పాడేరు శాసనసభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఆదేశాలమేరకు శంకులమిద్దె గ్రామంలో స్థానిక సూపర్ సర్పంచ్ మరియు వైసీపీ మండల సీనియర్ నాయకులు కొండపల్లి సత్యనారాయణ స్థానిక ఎంపీటీసీ గబ్బాడి సన్యాసి దొర చేతులుమీదుగా కొబ్బరికాయ కొట్టి సర్వే ప్రారంభించడం జరిగింది. కార్యక్రంలో పంచాయితీ సర్వేయర్ మత్యారాస జైసింహారాజు విఆర్ఓ కాంతారావు మాజీ సర్పంచ్ గబ్బాడి వండు దొర గ్రామస్తులు చిట్టిబాబు నాగేశ్వరావు కోటిబాబు కామేశ్వరావు రామారావు తదితారులు పాల్గున్నారు.

శ్రీ ఉమేష్ చంద్ర ఐపిఎస్ మెమోరియల్ మెగా క్రికెట్ టోర్నీ విజేత బ్లూ స్టార్స్ చింతూరు



విశాలాంధ్ర -చింతూరు: కూనవరం ఫర్ ది పీపుల్ యూత్ అధ్వర్యంలో శ్రీ ఉమేష్ చంద్ర ఐ పి యస్ మెమోరియల్ మెగా క్రికెట్ టోర్నీనీ చింతూరు డివిజన్ లోని కూనవరం లో నిర్వహించగా చింతూరు బ్లూ స్టార్ మరియు వి ఆర్ పురం క్రికెట్ జట్లు ఫైనల్ లో తలపడగా టాస్ గెలిచిన వి ఆర్ పురం జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. టాస్ ఓడి బ్యాటింగ్ కు దిగిన చింతూరు బ్లూ స్టార్స్ వారు నిర్ణీత 15 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 96 పరుగులు చేయగా 97 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన విఆర్ పురం జట్టు 13 ఓవర్లకు 60 పరుగుల వద్ద ఆలౌట్ అవడంతో చింతూరు బ్లూ స్టార్ వారు విజయం సాధించారు. బ్లూ స్టార్ నుంచి చిట్టి 32 పరుగులతో రాణించగా బ్లూ స్టార్ బౌలర్ సుబ్రమణ్యం 4 వికెట్లతో రాణించారు. ఈ టోర్నీలో మూడవ స్థానంలో చింతూరు ఏ జట్టు నిలిచింది.

మున్సిపల్ వైస్ చైర్మన్ మూర్తి రాజీనామా



విశాలాంధ్ర-నర్సీపట్నం: నర్సీపట్నం మున్సిపల్ వైస్ చైర్మన్ పదవికి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాలుగో వార్డ్ కౌన్సిలర్ గొలుసు నరసింహమూర్తి సోమవారం సాయంత్రం రాజీనామా చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, నాయకులతో కలిసి, మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ కనకా రావుకు రాజీనామా పత్రాన్ని అందజేశారు. రెండు సంవత్సరాల తర్వాత, వైస్ చైర్మన్ పదవి మరొకరికి ఇవ్వడం జరుగుతుందని, ఆరోజే ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ చెప్పడం జరిగిందని, అప్పటి మాట ప్రకారం తాను రాజీనామా జరిగిందని విలేకరులకు తెలియజేశారు. మార్చి 18వ తేదీన రాజీనామా చేయాల్సి ఉన్నప్పటికీ, ఈనెల 29న మున్సిపల్ సమావేశం ఉన్నందున, రాజీనామా చేయడంలో జాప్యం జరిగిందని, అంతేతప్ప ఎమ్మెల్యే ఉమా శంకర్ గణేష్ తో కానీ, పార్టీతో కానీ, తమకు ఎలాంటి విభేదాలు లేవని, పార్టీ కోసం, ఎమ్మెల్యే గణేష్ కోసం, పనిచేస్తానని ఈ సందర్భంగా వైస్ చైర్మన్ పదవికి రాజీనామా చేసిన గొలుసు నరసింహమూర్తి వెల్లడించారు .రాజీనామా సమయంలో ఆయనతో పాటు, రెండో మున్సిపల్ వైస్ చైర్మన్ తమరాన అప్పలనాయుడు, కౌన్సిలర్లు వీరమాచినేని జగదీశ్వరి, బోడపాటి సుబ్బలక్ష్మి, బైపిరెడ్డి చినబాబు ,మాకిరెడ్డి బుల్లి దొర వైయస్సార్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు ఏకాశివ, కో ఆప్షన్ కౌన్సిలర్ షేక్ రోజా తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి బాడీ లిఫ్టింగ్ పోటీల్లో పతకాలు సాధించిన చోడవరం క్రీడాకారులు

విశాలాంధ్ర-చోడవరం : రాష్ట్ర స్థాయి బాడీ లిఫ్టింగ్ పోటీల్లో చొడవరానికి చెందిన ఇద్దరు క్రీడాకారులు విజయం సాధించినట్లు అనకాపల్లి బాడీ లిఫ్టింగ్ అసోసియేషన్ ఇన్చార్జ్ పుల్లేటి గణేష్ సోమవారం మీడియాకు తెలియజేశారు. ఈ నెల ఒకటిన విశాఖ లోని సత్యం జంక్షన్ దగ్గర గల వివేకానంద ఫంక్షన్ హాల్లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి బాడీ లిఫ్టింగ్ పోటీలలో అనకాపల్లి జిల్లా చోడవరం కు చెందినటువంటి కె. మణికంఠ 80 కేజీల విభాగంలో మొదటి స్థానం మరియు జి. యుగంధర్ 60 కేజీల విభాగంలో 3వ స్థానం సాధించడం జరిగిందన్నారు. అనకాపల్లి జిల్లా ఏర్పడిన తర్వాత మొట్టమొదటి బాడీ లిఫ్టింగ్ విజేతలు వీరేనని తెలియజేశారు. వీరికి ఆంధ్రప్రదేశ్ బాడీ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ కిలాని గణేష్, వైసిపి నాయకుడు చొక్కాకుల వెంకట్రావు చేతుల మీదుగా బహుమతులు అందజేశారని తెలిపారు. విజేతలు పంజాబ్ లో జరగబోయే జాతీయ స్థాయి బాడీ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొంటారని ఆంధ్రప్రదేశ్ బాడీ లిఫ్టింగ్ అసోసియేషన్ తెలియజేసింది. విజేతలను అనకాపల్లి బాడీ లిఫ్టింగ్ అసోసియేషన్ ఇన్చార్జ్ పుల్లేటి గణేష్ చోడవరం ప్రజలు అభినందించారు

గిరిజనులకు నష్టం కలిగిస్తున్న వైకాపా

టీడీపీ నాయకులు ఎంవివి ప్రసాద్. దుచ్చరి చిట్టిబాబు

విశాలాంధ్ర-చింతపల్లి: గిరిజన పక్ష పాతి అని గొప్పలు చెప్పుకునే వైసీపీ ప్రభుత్వం ఆ గిరిజనులకే అన్యాయం చేసేందుకు బోయ వాల్మీకులు, బెంతు ఒరియాలను గిరిజన తెగల జాబితాలో చేర్చేందుకు సిద్ధపడడం దుర్మార్గమైన చర్య అని తెలుగుదేశం పార్టీ నాయకుడు, గిరిజన సహకార సంస్థ మాజీ చైర్మన్ ఎంవివిఎస్ ప్రసాద్ అన్నారు. చింతపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దుచ్చరి చిట్టిబాబుతో కలిసి మాట్లాడుతూ నాడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జగన్మోహన్ రెడ్డి తండ్రి దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో బొక్సైట్ అనుమతులు ఇచ్చారన్నారు. ఆ అనుమతుల జీవో 97ను తెలుగుదేశం పార్టీ కి ఆపాదించి దాన్ని తొలగించి గిరిజనుల పక్షాన నిలుస్తానన్న వైయస్ జగన్మోహన్ రెడ్డి మాటలు నీటిమూటలు అయ్యాయన్నారు. అధికారం కోసం గిరిజనులను పావులుగా వాడుకుంటున్న వైకాపా ప్రభుత్వానికి రాబోవు సార్వత్రిక ఎన్నికలలో ఈ ప్రాంతంలో గిరిజనులే తగిన గుణపాఠం చెబుతారని వారు జోస్యం చెప్పారు. ఇప్పటికైనా గిరిజన శాసనసభ్యులు బోయ వాల్మీకులు, బెంతు ఒరియాలను గిరిజన జాబితాలో చేర్చే తీర్మానాలకు వ్యతిరేకంగా తీర్మానాలు చేసి బయటకు రావాలని లేనిపక్షంలో వారిని గిరిజన ద్రోహులుగా పరిగణించవలసి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

దొంగలు బాబోయ్ దొంగలు

విశాలాంధ్ర-వి.ఆర్.పురం: మండలంలోని రాజుపేట కాలనీ, రేఖపల్లి గ్రామాల్లో ఆదివారం రాత్రి దొంగలు మళ్ళీ అలజడి సృష్టించారు. రాజుపేట కాలనీ గ్రామానికి చెందిన దొంతెరుపుల శిరీష అనే మహిళ నిద్రిస్తుండగా ఆమె మెడలోని బంగారపు తాడును గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారని, ఎర్రటి ద్విచక్ర వాహనంపై వచ్చారని, తెల్లని చొక్కా, షార్ట్ పై ఉన్నాడని బాధితురాలు తెలిపారు. గట్టి గా కేకలు వెయ్యగా పారిపోయిన్నట్లు బాధితురాలు తెలిపారు. అదేవిధంగా రేఖపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వెనుక ఉంటున్న మరో మహిళ మెడలో బంగారపు తాడును బలవంతంగా లాక్కోగా తెగిన తాడు తన దగ్గరే ఆగిపోయిందని తెలిపారు. ఆమె గట్టిగా కేకలు వేయగా వ్యక్తులు పారిపోయినట్లు తెలిపారు. తమ ఇంట్లోని వ్యక్తులు దొంగలను వెంబడించగా వారి ఆచూకీ లభ్యం కాలేదని తెలిపారు.

ప్రశాంతంగా పది పరీక్షలు



విశాలాంధ్ర -పెద గంట్యాడ: నడుపూరు ఉన్నత పాఠశాలలో పదవ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. నిర్ణీత సమయం లో విద్యార్థులు హాజరయ్యారు.ఎటువంటి ఆటంకములు లేకుండ పోలీసుల సహాయం సహకారలతో పరీక్షలు సజావుగా సాగాయి అని ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు తెలిపారు.

కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి



విశాలాంధ్ర-కె కోటపాడు: మార్గదర్శి చిట్ ఫండ్స్ విషయంలో వైకాపా ప్రభుత్వం కక్షపూరిత ధోరణితో వ్యవహరిస్తున్నదని మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు పైలా ప్రసాదరావు విమర్శించారు. రివర్స్ టెండ రింగ్ తో మొదలైన పాలన పారిశ్రామిక వేత్తలను భయపెట్టే దాకా వచ్చిందని అన్నారు. గత నాలుగేళ్లలో వైకాపా ప్రభుత్వ లోపాలను ఎత్తి చూపుతున్న ఈనాడు గొంతు నొక్కేందుకు మార్గదర్శిపై దాడులు, కేసులకు తెగబడ్డారని విమర్శించారు. మంచి పేరున్న బ్రహ్మయ్య అండ్ కో ఆడిట్ సంస్థ భాగస్వామి శ్రావణ్ ను కూడా అరెస్టు చేశారని అన్నారు. ఆడిటర్లకు వున్న నియమ, నిబంధనలనూ తుంగలోకి తొక్కే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని పైలా విమర్శించారు.

అనాధ పిల్లల సమాచారం అంగన్వాడీలకు అందజేయాలి

విశాలాంధ్ర-జి మాడుగుల: మండల కేంద్రంలో తల్లిదండ్రులు లేని అనాధ పిల్లలు(18) అలాగే తల్లి లేదా తండ్రి లేని చిన్న పిల్లలు వివరాలు మీ సమీపంలో వున్న అంగన్వాడీ టీచర్ కు అందచేస్తే మిషన్ వాత్సల్య కేంద్ర ప్రభుత్వ పథకం కింద నెలకి రూ.4వేల వరకు డబ్బులు వస్తుందని జి.మాడుగుల సీడీపీవో సువర్ణమ్మ తెలిపారు. 1. తల్లి లేదా తండ్రి చనిపోతే డెత్ సర్టిఫికెట్టు, 2. తల్లిదండ్రి విడాకులు/విడిగా వున్నట్లయితే వి.ఆర్.ఓ., లెటర్, 3. తల్లి, తండ్రి, బిడ్డ ఆధార్ కార్డులు, 4. బిడ్డ పుట్టిన తేదీ సర్టిఫికెట్టు, 5. గార్డియన్ అనగా తల్లి గాని తండ్రి గాని ఎవరు ఉంటే వాళ్ళతో బిడ్డకు జాయింట్ బ్యాంక్ అకౌంట్ లేదా బిడ్డ పేరున అకౌంట్ వున్నా పర్వాలేదు. 6. ఇద్దరు పిల్లలైతే రెండు బ్యాంక్ అకౌంట్లు కావాలి. 7. అంగన్ వాడి టీచర్ దగ్గర దరఖాస్తు తీసుకుని నింపి వీటిని జతచేసి వారికి అందచేయాలి. వివరాలకు దగ్గర్లో ఉన్న అంగన్వాడి టీచర్ ను సంప్రదించాలని అన్నారు.

ముత్యాలమ్మ అమ్మవారి ఉత్సవానికి మిరుమిట్లు గొలిపే విద్యుత్ దీపాల ఏర్పాటు

లైటింగ్ కు అడ్వాన్స్‌గా లక్ష రూపాయలు అందించిన ఉత్సవ కమిటీ



విశాలాంధ్ర-చింతవల్లి : చింతపల్లి గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ తల్లి ఉత్సవం సందర్భంగా లైటింగ్ ఏర్పాటు నిమిత్తం లైటింగ్ ఏర్పాటు చేసే వ్యక్తికి అడ్వాన్స్ గా ముత్యాలమ్మ అమ్మవారి ఆలయం వద్ద లక్ష రూపాయల నగదును ఉత్సవ కమిటీ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు హేమంత్ కుమార్, బాలయ్య లు మాట్లాడుతూ సుమారు ముప్పై లక్షల రూపాయల వ్యయం తో నిర్వహించ నున్న ఈ ఉత్సవ కార్యక్రమంలో ఎక్కడ, ఎటువంటి విద్యుత్ సమస్య తలెత్తకుండా అవసరమైన ప్రతీ చోట విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, అదే విధంగా ఆలయం వద్ద, ప్రదర్శన లు ఇచ్చే స్టేజీ ల వద్ద, గ్రామంలో కేటాయించిన అన్ని ప్రదేశాలలో గతం కంటే మిన్నగా విద్యుత్ దీపాలు ఉండాలనీ, వెలుగులు విరజిమ్మేలా, భక్తులకు మిరుమిట్లు గొలిపే విధంగా విద్యుత్ కాంతులు ఉండాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవకమిటీ కోశాధికారి పసుపులేటి వినాయకరావు, ప్రధాన కార్యదర్శి పెడిరెడ్ల బేతాళుడు, ఉత్సవ కమిటీ సభ్యులు షేక్ నూరు బాబు, పెయ్యల. శ్రీను, గాజుల శ్రీను, పైల శ్రీను (కోపు), చిందా ద అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌సిఎల్ పరిశ్రమలో పూడిమడక కార్మికుడు మృతి



విశాలాంధ్ర-అచ్యుతాపురం: ఆర్‌సిఎల్ పరిశ్రమలో విధులు నిర్వహిస్తుండగా క్రేన్ తగిలి కొవిరి పెంటయ్య (45) మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆర్‌సిఎల్ పరిశ్రమ యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే కొవిరి పెంటయ్య మృతి చెందినట్లు కుటుంబీకులు ఆరోపించారు. పెంటయ్య ప్రమాదం జరిగినచోట మృతి చెందినట్లు వారు తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. పెంటయ్య మృతితో ఒక్కసారిగా కుటుంబం రోడ్డున పడి, తల్లిపిల్లల భవిష్యత్తు అందకారమైందని ఆవేదన చెందారు. మృతుని కుటుంబానికి 2 కోట్ల నష్టపరిహారం కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని వైసిపి, టిడిపి, సిఐటియు నాయకులు డిమాండ్ చేసారు. జిల్లా ఉపాధ్యక్షులు రొంగలి రాము, ఉమ్మిడి అప్పారావు, వాసుపల్లి శ్రీను, ఉమ్మిడి జగన్, గంగిరి రవి, చోడిపల్లి నూకరాజు, కుటుంబ సభ్యులు, గ్రామస్థులు మృతుని కుటుంబానికి మద్దతుగా న్యాయం జరిగే వరకూ పోరాడుతామన్నారు.

ప్రశాంతంగా ప్రారంభమైన పది పరీక్షలు

విశాలాంధ్ర-నర్సీపట్నం: పదవ తరగతి వరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. నర్సీపట్నం మండలంలోని 9 పరీక్షా కేంద్రాలలో 2079 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా, 2069 మంది పరీక్షకు హాజరయ్యారని, 10 మంది తెలుగు పరీక్షకు గైర్హాజరైనట్లు మండల విద్యాశాఖ అధికారి సాయి శైలజ తెలిపారు. గట్టి పోలీసు బందోబస్తు కు తోడుగా కొన్ని కేంద్రాలలో నిఘా నేత్రాల పరిశీలనలో, ఉన్నతాధికారుల పర్యవేక్షణలో సజావుగా వరీక్షలు ప్రారంభమయ్యాయి.

నాతవరం: పదో తరగతి పరీక్షలు సోమవారం నుంచి మండలంలో ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మండలంలో రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంఇఓ టి.అమృతకుమార్ మాట్లాడుతూ ఈ రెండు పరీక్షా కేంద్రాల్లో 525 మంది విద్యార్థులు పరీక్ష రాస్తున్నట్లు ఆయన చెప్పారు. నాతవరం పరీక్షా కేంద్రంలో 311 మంది గాను 310 మంది, డి.ఎర్రవరం పరీక్షా కేంద్రంలో 214 మంది హాజరైనట్లు తెలిపారు. ఆయా పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.





చోడవరం: మండలంలోని ఆరు కేంద్రాల్లో సోమవారం నుండి ప్రారంభం అయిన పది పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు మండల విద్యా శాఖాధికారి ఎస్.శ్రీనివాసరావు తెలియజేశారు. చోడవరం పట్టణం లో నాలుగు, గ్రామీణ ప్రాంతాల్లో రెండు కేంద్రాలు కేటాయించారు. పట్టణంలోని మహతి స్కూల్ లో 220 మంది, భాష్యం స్కూల్ లో 250 మంది, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 250 మంది, జెడ్పీ గర్ల్స్ హై స్కూల్ లో 240 మంది, గోవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 255 మంది, లక్కవారం ఉన్నత పాఠశాలలో 130 మంది విద్యార్థులను కేటాయించారు. మండల పరిధిలో మొత్తం 1345 మంది విద్యార్థులు పది పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు. గోవాడ ఉన్నత పాఠశాల లో రెగ్యులర్ విద్యార్థి ఒకరు ఈ రోజు పరీక్షకు హాజరు కాలేదు అన్నారు. అత్యవసరమైతే పోలీస్ ల ద్వారా ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలని ఉన్నతాధికారుల ఆదేశాల నేపథ్యంలో ఉపాధ్యాయులు, డిపార్ట్మెంట్ అధికారులతో సహా ఎవ్వరినీ ఫోన్ అనుమతించ లేదు. పది పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ చెప్పిన టీచర్లు



చింతూరు: మండలంలోని నరసింహాపురం ఆశ్రమ పాఠశాలలో సోమవారం 10వ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు మంచిగా ఉత్తీర్ణత శాతంతో ఎక్కువ ఎక్కువ మార్కులు సాధించి పాఠశాలకు మంచి పేరు తేవాలని ఆల్ ద బెస్ట్ అను ఉపాధ్యాయులు చెప్పారు. అనంతరం విద్యార్థులకు పెన్నులు, పెన్సిల్లు, రబ్బర్లు, చెక్ మార్లు సచివాలయం కన్వీనర్లతో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ వుర్మ వెంకటనారాయణ, వార్డెన్ సవలం రవి, శశి రెడ్డి, పకిడ్ దొర, రత్నారెడ్డి, రాజు తదితర్లుపాల్గొన్నారు.

బినామీల పేరున భూకొనుగోళ్లను అరికట్టాలి



విశాలాంధ్ర -దేవీపట్నం: ఏజన్సీలో గిరిజనేతరులు గిరిజనులను బినామీలుగా చేసి భూముల కొనుగోళ్లకు పాల్పడుతున్నారని అటువంటి అక్రమాలను తక్షణమే అరికట్టాలని గిరిజనులు కోరారు సోమవారం రంపచోడవరం ఐటీడీఏ సమావేశపు హాల్ ల్లో సబ్ కలెక్టర్ శుభం బన్సల్ వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో రంపచోడవరం సబ్‌కలెక్టర్ శుభం బన్సల్ .రంపచోడవరం మొబైల్ మెజిస్ట్రేట్ జాన్ రాజ్. ఐటీడీఏ పరిపాలనాధికారి డి ఎన్ వి రమణ ఇరువురు కలిసి నిర్వహించిన స్పందన కార్యక్రమం లో గిరిజనులు ప్రధానంగా ఈ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రంపచోడవరం శుభం బన్సల్ మాట్లాడుతూ ఈవారం సుమారు 20 దరఖాస్తులు రావడం జరిగిందని తెలిపారు. ఏజెన్సీలోని గిరిజనుల నుండి గిరిజనేతరులు బినామీల పేరుమీద భూ కొనుగోలు అరికట్టాలని అదేవిధంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం గిరిజనుల నుండి గిరిజనులు భూములు కొనుగోలు చేసుకునే విధంగా తగు చర్యలు చేపట్టాలని అదేవిధంగా రెవెన్యూ రికార్డుల ప్రకారం రీ సర్వే చేయాలని బాధిత గిరిజన భూములకు న్యాయం చేయాలని ఏజెన్సీలోని ఆక్రమణలు నివారించాలని పెదగెద్దాడ సర్పంచ్ వడగల ప్రసాద్ దరఖాస్తు సమర్పించారు. వై రామవరం మండలం లోని మదుగు కోట గ్రామ సమీపంలోని కొత్త వీధికి కరెంటు సౌకర్యం ఏర్పాటు చేయాలని తంగుల ఉర్దూ. తంగుల బలరాం దరఖాస్తు సమర్పించారు. దేవీ పట్టణ మండలం వెలగపల్లి జంక్షన్ నుండి సిహెచ్ గంగవరం వరకు ఎనిమిది కిలోమీటర్ల రహదారికి బీటీ రోడ్డు ఏర్పాటుకు పనులు ప్రారంభించి ప్రస్తుత నిలిపివేయడం జరిగిందని వెంటనే ఈ పనులు ప్రారంభించి ఈ బీటి రోడ్డు పూర్తి చేయాలని పాముగడ్డి సర్పంచ్ కోసు బుచ్చన్నదొర ఈక రాజన్న దొర దరఖాస్తు సమర్పించారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమశాఖ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ .డియస్ శాస్త్రి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు జి.డేవిడ్ రాజు, నాగేశ్వరరావు. ఎండి యూసఫ్. జిసిసి మేనేజర్ మురళి నాగరాజా రెడ్డి డాక్టర్ గోపిక.డాక్టర్ రాధిక. ఏరియా ఆసుపత్రి సూపర్ ఇండెంట్ డాక్టర్ కల్పన. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సాయిసతీష్. దుర్గాప్రసాద్. రాజేంద్ర బాబు. ఎ.వెంకటేశ్వరరావు. ఎడిఎ .సిహెచ్ కెవి చౌదరి..డిడి గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయ సూపరిండెంట్ బి.కిషోర్ సివిల్ సప్లై అధికారి సి.శ్రీహరి. సబ్ కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి యం.సావిత్రి. మత్స్యశాఖ అధికారి రమేష్. లీగల్సన్ న్యాయవాది సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి బాలినేని బినామీల భారీ భూకబ్జా...

మాజీ మంత్రి వియ్యంకుడు కుండా భాస్కర్ రెడ్డి లేఅవుట్లో 200 కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములు కబ్జా....

అచ్యుతాపురం చౌడపల్లి లేఔట్ లో 15 ఎకరాలకు పైగా అటవీ, రెవెన్యూ శాఖల భూముల ఆక్రమణ...

అనుమతి 105 ఎకరాలకు, కాంపౌండ్ వాల్ 125 ఎకరాల పైగా చుట్టూ ...

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం : విశాఖలో విలువైన భూములను అధికార వైసిపి ప్రజా ప్రతినిధులు, వారి అనుచరుగణం కబ్జాల పర్వం కొనసాగుతూనే ఉంది. వైసీపీకి చెందిన మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస్‌రెడ్డి అండదండలతో అనకాపల్లి జిల్లా అచ్చుతాపురంలో వందల కోట్ల ప్రభుత్వ భూములు కబ్జా గురయ్యాయని, బాలినేని వియ్యంకుడు కుండా భాస్కర్ రెడ్డి అచ్యుతాపురం మండలం చౌడపల్లిలో వేసిన 105 ఎకరాలు లేఔట్‌లో అడుగడుగునా అక్ర మాలు అన్యాయాలు జరిగాయని జనసేన 22వ వార్డు కార్పొరేటర్ పీతలమూర్తి యాదవ్ సోమవారం స్పందన లో కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. 2009లో 105 ఎకరాల్లో లే అవుట్ వేసిన భాస్కర్ రెడ్డి, బాలినేని మంత్రి అయ్యాక చుట్టూ ఉన్న ప్రభుత్వ అటవీ శాఖ భూములను కబ్జా చేసి 125 ఎకరాల చుట్టూ కాంపౌండ్ వాల్ ను నిర్మించారని ఆయన ఆరోపించారు. రాజకీయ పలుకు బడిని ఉపయోగించి పొలిటికల్ సఫరర్ కోటాలో కుసుకు వెంకట రత్నమ్మ, గోపాలం రాజ్యలక్ష్మి కుటుంబీకులకు ప్రభుత్వం కేటాయించిన 8 ఎకరాలను 22 ఏ లో నుంచి తప్పించి పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్ప డ్డారని, మంత్రి బాలినేని అండ తో వియ్యంకుడు భాస్కర్ రెడ్డి బినామీలు సినెంబర్ 1901/1 2009 వి పేరిట డి టీ సీ పీ నుంచి పొందిన లేఔట్ లో కబ్జాలు, ఆక్రమణలు, ఉల్లంఘనల కారణంగా ప్రభుత్వానికి 200 కోట్లకు పైగా నష్టం వాటిల్లిందన్నారు.

పెద్దఎత్తున అటవీశాఖ భూముల ఆక్రమణ

ఈ లేఔట్ ను అనుకొని సర్వేనెంబర్ 220 , 222, 224 లలో ఉన్న పది ఎకరాలకు పైగా అటవీ శాఖ భూము లను ఆక్రమించారు. నిబంధనల మేరకు లేఔట్ కు ఆను కొని అటవీ శాఖ భూములు ఉంటే ఏడు మీటర్లను బఫర్ జోన్‌గా వదిలేయాలి. అయితే అందుకు విరుద్ధంగా బాలినేని బినామీల బృందం మరో 8 మీటర్ల మేర అటవీ శాఖ భూములను ఆక్రమించి ఇందులోనే కాంపౌండ్ వాల్ నిర్మించింది. నిర్మించిన సమయంలో బాలినేని శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర పర్యావరణ అటవీ మంత్రిత్వ శాఖ వ్యవహరిస్తుండటం గమనార్హం. ఆయన సంబంధిత శాఖ మంత్రిగా ఉండటంతో అటవీ శాఖ అధికారులు ఎవరు లేఅవుట్ వైపు కన్నెత్తి కూడా చూడలేదు.

ప్రభుత్వ జిరాయితీ ఆక్రమణ...

సర్వే నెం.218,225, 226, 227లో ఉన్న ఐదు ఎకరాల కు పైగా ప్రభుత్వ పోరంబోకు, చెరువులను ఆక్రమించి నిబంధనలకు విరుద్ధంగా కాంపౌండ్ వాల్ ను, రహదారిని నిర్మించారు. పక్కనే ఉన్న చెరువును 100 అడుగుల పొడవున కబ్జాచేసి 60 అడుగుల రోడ్డు 40 అడుగుల్లో చెరువుగట్టు నిర్మించారు. దీనికి సమీపంలో ప్రైవేట్ భూమి ఏమీ లేనప్పటికీ గ్రామస్తులు రహదారి కావాలంటున్నరని ఫోర్జరీ డాక్యుమెంట్లు సమర్పించి 120 అడుగుల సర్కిల్ ను ప్రభుత్వ భూమిలో లే అవుట్ కోసం ఏర్పాటు చేశారు.

పొలిటికల్ సఫరర్ భూమి కి ఎసరు....

ప్రభుత్వం గతంలో స్వాతంత్ర సమరయోధులు, పదవి విరమణ చేసిన సైనిక అధికారులు, పొలిటికల్ సఫారర్ లకు కేటాయించిన భూముల రిజిస్ట్రేషన్ల ను నిషేధించే 22ఏలో పెట్టింది. అందులో భాగంగా బాలినేని బినామీ లు లేఔట్ లోని 174/5, 174/6 లోని భూములు కొన్ని దశాబ్దాల పాటు 22 ఏ లోనే ఉన్నాయి. బాలినేని బినామీలు ఆ వంకతో వీటిని కారు చౌక గా కొట్టేసి 22 ఏ లో నుంచి తప్పించేశారు. గతంలో పెద్దిరాజు అచ్చుతాపురం ఎమ్మార్వో గా ఉన్నప్పుడు ఈ భూములను 22ఎ నుంచి తీయటం సాధ్యం కాదని నివేదిక ఇచ్చినప్పటికీ ఆర్డీవోగా పనిచేసిన కే శ్రీధర్ కు రాజకీయ పరమైన పదవుల హామీలు ఇచ్చి అనుకూలంగా మలచు కొనట్లు ఆరోపణలు ఉన్నాయి. నిబంధనలకు విరుద్ధంగా వున్న పలు లేఅవుట్ ల అనుమతులను ప్రత్యేక కార్యక్రమం చేపట్టి పెద్దఎత్తున రద్దు చేసిన వియంఆర్డిఏ అధికారులు మంత్రి బాలినేని పలుకుబడి కారణంగా ఇప్పటివరకు ఈ లేఔట్ జోలికి వెళ్లలేదు. అనుమతి పొందిన లేఔట్ ప్రకారం ఇది గేటెడ్ కమ్యూనిటీ కాదు. అయితే గేటెడ్ కమ్యూనిటీ మాదిరిగా లేఔట్ చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించి గేట్లు ఏర్పాటు చేశారు. అలా కాంపౌండ్ వాల్ నిర్మిస్తే దాని వెంట 40 అడుగుల రోడ్డు కచ్చితంగా వేయాలి. ఇక్కడ ఆ నిబంధన పాటించలేదు. మంత్రి అండ చూసుకొని ప్రభుత్వ నియమ నిబంధనలు, చట్టాలు తమకేమీ వర్తించమన్నట్టు భాస్కర్ రెడ్డి బృందం వ్యవహరించింది. ప్రభుత్వ అధికారుల తక్షణమే స్పందించి ప్రభుత్వ భూములను కబ్జా చేసిన నిబంధనలను ఉల్లంఘించిన ఈ లేఔట్ ను రద్దుచేయాలి. అటవీశాఖ, ప్రభుత్వ భూములలో నిర్మించిన కాంపౌండ్ వాల్‌ను వెంటనే కూల్చివేయాలి. చెరువు అక్రమణ తొలగించి దానిని పునరు ద్ధరించాలి. అటవీశాఖ, రెవెన్యూ శాఖ, పట్టణ అభివృద్ధి శాఖల అధికారుల తో ఒక ప్రత్యేక విచారణ బృందాన్ని (సిట్ ను) ఏర్పాటు చేసి ఆక్రమణలు, ఉల్లంఘన పై విచారణ జరపాలని, లేనిచో లబ్ధిదారులు, విపక్ష పార్టీల నేతలు డిమాండ్ చేస్తున్నారు.

బైక్‌ను ఢీకొన్న లారీ: వ్యక్తి మృతి

విశాలాంధ్ర -మాకవరపాలెం: మాకవరపాలెం మండలం రాజుపేట శివారులో సోమవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. అన్‌రాక్ కంపెనీకి ముడుసరుకుతో వస్తున్న ఏవి 39యుజి 6599 నెంబరు గల లారీ నిర్లక్ష్యంగా బైక్‌ను ఢీకొట్టింది. దీంతో బైక్ మీద ఉన్న కశింకోట మండలం తాళ్లపాలెంకు చెందిన మిరపురెడ్డి సన్యాసి రావు(37) అక్కడికక్కడే మృతిచెందాడు. మాకవరపాలెం ఎస్సై రామకృ ష్ణారావు సంఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృత దేహాన్ని నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

ఆర్జీ దారులకు సంతృప్తికరమైన పరిష్కారం చూపాలి

విశాలాంధ్ర - శ్రీకాకుళం : ఆర్జీదారులకు సంతృప్తి కరమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశమందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో వివిధ మండలాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్, జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరీ, ఉప కలెక్టర్ జయదేవి, కొవ్వాడ ఎస్.డి.సి మురళీ కృష్ణ కలసి జిల్లా కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీ కేష్ లాఠకర్ మాట్లాడుతూ స్పందన వినతుల పరిష్కారంలో నాణ్యతా ప్రమాణాలను మెరుగుపరచుకొని పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. స్పందన కార్యక్రమంలో స్వీకరించే ప్రతి దరఖాస్తును 24 గంటల్లో ఓపెన్ చేసి పరిష్కరించడమా లేదా తిరస్కరించడమా అనే అంశాలపై వివరణ ఇవ్వాలని తిరస్కరించదలిస్తే సరైన కారణాలు తెలపాలన్నారు. జగనన్నకు చెబుతాం దరఖాస్తులపై ఆడిట్ చేయాలని జిల్లా పరిషత్ సి.ఇ.ఓ కి సూచించారు.

విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

రక్త హీనత లోపం ఉన్నవారి ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలి

జాయింట్ కలెక్టర్ కె ఎస్ విశ్వనాథన్

విశాలాంధ్ర-బ్యూరో విశాఖపట్నం : రక్తహీనత లోపం ఉన్న గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరిస్థితులపై ప్రత్యేక దృష్టి, వారికి సరైన పోషకాహారం అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కె ఎస్ విశ్వనాథన్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం ఆయన కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా మాతా శిశు సంక్షేమ శాఖ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు ఎనీమియా (రక్తహీనత లోపం) బారిన పడకుండా ఉండేందుకు, బాలింతలకు, చిన్నపిల్లలు బరువు తక్కువ ఉండడం, చురుకుదనం, ఎదుగుదల లోపం శాతాన్ని తగ్గించడానికి అంగన్వాడీ కేంద్రాల ద్వారా సరైన పోషకాహారాన్ని అందించాలని అన్నారు. సచివాలయ వాలంటీర్ల సహాయంతో తమ పరిధిలో ఉన్న ప్రతి గర్భిణీ మహిళను నమోదు చేయాలన్నారు . రక్తహీనత లోపం కలిగిన గర్భిణీ స్త్రీలకు అవసరమైన మందులు అందించాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. ప్రతి నెల క్రమం తప్పకుండా తక్కువ బరువు ఉన్న, తక్కువ ఎత్తు ఉన్న వారి పట్ల శ్రద్ధ కనబరచాలని తెలిపారు. వ్యాధి నిరోధక టీకాలు వంద శాతం ఇవ్వాలని, తల్లులు తమ పిల్లలకు తల్లి పాలు అందించే విధంగా వారికి అవగాహన కల్పించాలని అన్నారు. గర్భిణీ స్త్రీలకు ఖచ్చితంగా 12 శాతం కంటే హిమోగ్లోబిన్ ఉండేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు ఇచ్చే ఎంసీపీ కార్డులోని చివరి పేజీలో గల సూచనలను అర్థమయ్యేలా వివరించాలని, ఐరన్ , ఫోలిక్ యాసిడ్ ట్యాబ్లెట్లు వేసుకునేలా చూడాలని సూచించారు. సచివాలయ మహిళా పోలీస్ సిబ్బంది ద్వారా గర్భిణీ మహిళలు తీసుకుంటున్న పోషకాహారం , మందులు వివరాలు మోనిటర్ చేయాలన్నారు. ఈ సమీక్షలో జిల్లా మాతా శిశు సంక్షేమ శాఖ పి డి వెంకటేశ్వరి ,ఐ సి డి ఎస్ సిబ్బంది, సి డి పీ వోలు , సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

జాబ్ కార్డు కలిగిన ప్రతీ కుటుంబానికి ఉపాధి పనులు

కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశం

విశాలాంధ్రపాడేరు: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లక్ష్యాలను అధిగమించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. జాబ్ కార్డు కలిగిన ప్రతీ గిరిజన కుటుంబానికి ఉపాధిపనులు కల్పించాలని స్పష్టం చేసారు. సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లాలోని ఎంపిడి ఓలు,తహశీల్దారులు,ఉపాధి హామీ ఎంపి ఓలు, ఇంజనీరింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఉపాధి హామీ పనులు, డి పట్టాలు పంపిణీ, మన బడి నాడు నేడు పనులు పురోగతి , భూములు రిసర్వే, పన్నులు వసూళ్ళు,అదార్ నవీకరణ,సుస్థిరాభివృద్ధి లక్ష్యాల పై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్, మే, జూన్ నెలలో ఉపాధి హామీ పనులు పెద్ద ఎత్తున చేయాలని సూచించారు. జాబ్ కార్డు పొందిన గిరిజన కుటుంబానికి రూ.25వేల వేతనం అందితే వచ్చే ఖరీఫ్ కాలంలో వ్యవసాయ పనులకు ఉపయోగ పడుతుందన్నారు. నూరు శాతం పనులు కల్పించే విధంగా పనులు ముందుగా గుర్తించి ప్రణాలిక బద్ధంగా పనులు చేయాలని సూచించారు. ఉపాధి హామీ కార్డులకు ఆధర్ తో అనుసంధానం, బ్యాంకు ఖాతాలకు అను సంధానం చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారి చేసారు . ఉపాధి హామీ పూడిక తీత పనులు చేస్తే వ్యవసాయ భూములకు సాగు నీరుందుతుందన్నారు.ఆధార్ కార్డు లేని వారికీ మొబైల్ ఆధర్ కేంద్రాలను ఏర్పాటు చేసి ఆధార్ కార్డులు వచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇంటి పన్నులు వసూళ్లు చేయాలని స్పష్టం చేసారు.

నిధులు దుర్వినియోగం జరిగితే చర్యలు

మన బడి నాడు నేడు పనులో పటిష్టమైన నాణ్యతలు పాటించాలన్నారు. మరుగుదొడ్ల నిర్మాణం,తాగునీటి సదుపాయాలు, విద్యుత్తు పరికరాలు, తాగునీటి పైపులు, నిర్మాణ సామాగ్రి నాణ్యమైన వస్తువులు కొనుగోలు చేయాలని,నాసిరకం వస్తువులు కొనుగోలు చేసి నిధులు దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు తీసుకుం టామని సంబంధిత అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.నాడు నేడు పనులకు మండలాల వారి గా కేటాయించిన నిధుల వివరాలను తెలియజేసారు. నాణ్యతలో ఎక్కడా రాజీ పడకుదన్నారు. మన బడి నాడు నేడులో చేసిన పనులు విద్యార్థులకు ఉపయోగ పడే విధంగా ఉండాలని అన్నారు. గిరిజన రైతులకు డి పట్టాలు పంపిణీ చేయడానికి తహశీల్దా రులు చొరవ తెసుకోవాలన్నారు. డి. పట్టా భూములను గుర్తించి ఏస్సైన్ మెంట్ కమిటి దృష్టికి తెస్కుని వెళ్లి డి పట్టాలు పంపిణీ చేస్తామన్నారు. భూములు సర్వే చేసి సబ్డివిజన్ చేయాలని ఆదేశించారు.ఇన్ కం సర్టిఫికెట్స్ , కుల ధృవీ కరణ పత్రాల జారీ లో జాప్యం చేయకుడదున్నారు. (ఎస్ డి జి) సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించాలని ఆదేశించారు. ఈనెల 1న కలెక్టరేట్ లో వైద్య శిబిరం నిర్వహిం చామని 340 మంది ఉద్యోగులు హాజరై వైద్య పరిక్షలు చేయించుకున్నారని అన్నారు. అదేవిధంగా మండల కేంద్రాలు, పిహెచ్సి పరిధిలో వైద్యశిబిరాలు నిర్వహించాలని చెప్పారు. ఎక్కువమంది ఉద్యోగులు షుగర్ ,బిపిల తో భాదపడు తున్నారని వేసవిలో అప్రమతంగా ఉంటూ ఆరోగ్యపరమైన జాగ్రతలు పాటించాల న్నారు . ఈ సమావేశం లో జాయింట్ కలెక్టర్ జె. శివ శ్రీనివాసు, సబ్ కలెక్టర్ వి. అభిషేక్, అసిస్టెంట్ కలెక్టర్ అసుతోష్ శ్రీవాత్సవ, డిఆర్ఒ అంబేద్కర్, సర్వే సహాయ సంచాలకులు వై. మోహన్ రావు, ద్వామా పి డి రమేష్ రామన్,డి పి ఓ కొండల రావు ,డివిజినల్ పంచాయితి అధికారి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సింహాచలం దేవస్థానం పాదయాత్రను విజయవంతం చేయాలి

ఉక్కు అఖిలపక్ష కార్మిక సంఘాలు



విశాలాంధ్ర-పెదగంట్యాడ: విశాఖ ఉక్కు ప్రైవేటు కర్ణ కాకుండా కాపాడే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని ఉక్కు నిర్వాసితులు సంఘం నాయకులు పులి వెంకటరమణారెడ్డి అన్నారు విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా గడిచిన 780 రోజులుగా అలుపెరగని పోరాటాలు చేస్తుంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్న తీరును ఖండిస్తూ ఈనెల 15వ తారీఖున పెదగంట్యాడ గాంధీ విగ్రహం నుండి సింహాచలం దేవ స్థానం వరకు పాదయాత్ర కార్యక్రమం చేయబడుతుంది. ఈ కార్యక్రమంలో ఉక్కు నిర్వాసితులు ఉద్యోగులు కాంట్రాక్ట్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్పాలని కోరు తున్నామన్నారు. ప్రచారంలో భాగంగా పెదగంట్యాడ మండలంలో ఉన్న నిర్వాసితుల గ్రామ గ్రామాల్లో తిరిగి ప్రచారం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో యువ కార్మికులు నమ్మి సింహాద్రి ధర్మాల కనకరెడ్డి నంబారు సింహాద్రి నామాల శ్రీకాంత్ నిర్వాసితుల నాయకులు రామిరెడ్డి నెల్లిముక్కు గ్రామ పెద్దలు గొందేశి అప్పలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ పోస్టులకు ఇంటర్వ్యూలు



విశాలాంధ్ర-చింతూరు : ఐటీడీఏ పరిధిలో ఖాళీగా వున్న అంగన్వాడీ పోస్టులకు సోమవారం ఐటీడీఏ కార్యాలయంలో పీవో సూరజ్ ధనుంజయ్ గనోరే సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. చింతూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో 7, కూనవరం ప్రాజెక్టు పరిధిలో 5 పోస్టులకు ఈ ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇంటర్వ్యూలు నిర్వహించిన పోస్టులను మెరిట్ ఆధారంగా త్వరలోనే భర్తీ చేయనున్నట్లు పీవో తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంఅండాహ్వో డాక్టర్ పుల్లయ్య, చింతూరు సీడీపీవో విజయగౌరి, కూనవరం సీడీపీవో విమల పాల్గొన్నారు.

ఆగిన కోర్టు భవనాలు నిర్మాణం చేపట్టండి

ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్ కు ఎమ్మెల్యే వినతులు



విశాలాంధ్ర-చోడవరం: చోడవరం న్యాయస్థానాల సముదాయంలో నిర్మాణ దశలో ఆగిపోయిన భవనాలను నిర్మించాలని స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కరణం ధర్మ శ్రీ ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్ ను కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ కోర్టులో కొత్త భవనాలు నిర్మాణ దశలో ఆగి పోవడంతో న్యాయ మూర్తులు, న్యాయవాదులు, కక్షి దారులు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. న్యాయవాదులకు అవసరమైన కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ మేరకు ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్ మాధవి సుకన్యకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు కాండ్రెగుల డేవిడ్, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

అనకాపల్లి-అచ్చుతాపురం రోడ్డు మరమ్మతులు చేపట్టాలి

జెసికి వినతి పత్రం అందజేస్తున్న టిడిపి నేతలు



విశాలాంధ్ర-అనకాపల్లి: అనకాపల్లి-అచ్యుతాపురం రోడ్డు పూర్తిగా గతుకు లు పడి ధ్వంసం అయిందని, వాహన దారులు, ప్రయాణికులు పడరాని పాటుపడుతున్నారని తక్షణమే రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని కోరుతూ మునగపాక మండల తెలుగుదేశం నేతలు అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి, జేసీ కల్పనా కుమారికి వినపత్రం చేశారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నేతలు దొడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా రోడ్డు పూర్తిగా పెద్ద పెద్ద గొంతులు పడి ప్రయాణికులు వాహనదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారని,అనేకమంది ప్రాణాలు ఈ రోడ్డు ప్రమాదంలో గాల్లో కలిసిపోతున్నాయని, ఎన్నిసార్లు ఆందోళన చేస్తున్న ప్రభుత్వం నుండి స్పందన లేదని తక్షణ మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దాడి ముసిలినాయుడు, మొల్లేటి సత్యనారాయణ,మునగపాక రైతు సంఘం అధ్యక్షుడు ఆడారి మహేష్,మండల తెలుగు యువత అధ్యక్షులు ఉల్లింగల సంతోష్,శరగడం యోగి నాగేశ్వరరావు,ఆడారి జనార్దన్ రావు,ఆడారి లక్ష్మణరావు,వెలగా మురళి తదితరులు పాల్గొన్నారు. ...

లయన్ క్యాన్సర్ ఆసుపత్రికి రూ. లక్ష విరాళం



విశాలాంధ్ర -విశాఖ సిటీ: నగరంలోని లయన్స్ క్యాన్సర్ జనరల్ ఆసుపత్రికి రూ. లక్ష విరాళం లభించింది. విశాఖపట్నం వాల్తేర్ లయన్స్ క్లబ్ సభ్యులు లయన్ టి. గోపాలకృష్ణ సతీమణి టి. కృష్ణ లీల రూ. 50 వేలు, ప్రొఫెసర్ ఎన్ వి ఎస్ ఎస్ ప్రసాద్ రూ. 50 వేలు ఆసుపత్రి అభివృద్ధి కొరకు విరాళంగా ఇచ్చారు. ఈ నగదు మొత్తాన్ని చెక్కు రూపంలో ఆ ఆసుపత్రి మేనేజింగ్ ట్రస్ట్ ఆచార్య వి. ఉమామహేశ్వరరావు కి అందజేశారు. విరాళం అందజేసినందుకుగాను ఆచార్య ఉమామహేశ్వరరావు వారికి కృతజ్ఞతలు చెప్పారు. ఆ మొత్తాన్ని అవసరమైన పేదలకు, రోగులకు ఉపయోగిస్తామని హామీ ఇచ్చారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో మూడిళ్లు దగ్ధం



విశాలాంధ్ర-కొయ్యూరు : మండలంలోని గానుగల గ్రామంలో సంభవించిన అగ్ని ప్రమాదంలో మూడు తాటాకిళ్లు దగ్ధమై బాధితులు కట్టు బట్టలతో వీధిన పడ్డారు. మండలంలోని పెద్ద మాకవరం పంచాయతీ గానుగుల గ్రామానికి చెందిన దుచ్చరి సరస్వతి దుచ్చరి బంగారయ్య దుచ్చరి సింగారమ్మ ల తాటాకిల్లు విద్యుత్ షాక్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదానికి గురయ్యాయి. ఈ దుర్ఘటనలో బాధితు రాలు సరస్వతికి చెందిన 16 వేల రూపాయల నగదు ఎనిమిది బస్తాల జీడివిక్కలు 15 బస్తాల ధాన్యంతో పాటు మూడు ఇళ్లలోని నిత్యవసర సరుకులు సామగ్రి తిండిగింజలు దుస్తులు నగదు సర్వం అగ్నికి ఆహుతయ్యాయి. అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయి కట్టు బట్టలతో మిగిలిన బాదిత కుటుంబాలను ప్రభుత్వమే నష్టపరిహారం అందించి ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. అగ్ని ప్రమాదంలో ఇళ్లతో పాటు గ్రామస్తులంతా నిర్మించుకున్న రామాలయం కూడా దగ్ధమవటం తో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు.

అంగన్వాడీ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు



విశాలాంధ్ర - పాడేరు: పాడేరు రెవిన్యూ డివిజన్ ప రి ది. లో ని 11మండలాల పరిధిలోని స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రాలలోని 39 ఖాళీలుగా వున్నా అంగన్వాడీ కార్యకర్త, హెల్పర్, మినీ అంగన్వాడీ పోస్టుల భర్తీకి,అల్లూరి జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ఆయా పోస్టులకు దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ అభిషేక్ ఆధ్వర్యంలో ఇంటర్వులు నిర్వహించారు. 39 ఖాళీల టెక్నాలజీ 90 మంది అర్హతలు గల అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ అభిషేక్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇంటర్వులు చేపడుతున్నామన్నారు. ఇంటర్వులు అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తున్నామని, అక్రమాలకు చోటు లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి, జిల్లా వైద్యారోగ్యాశాఖ అధికారి డా జమిల్ భాషా. తదితరులు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలి

విశాలాంధ్ర -పాయకరావుపేట: పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు పెదిరెడ్డి నాగ వెంకటరమణ డిమాండ్ చేశారు. పరీక్షా కేంద్రాల్లో గాలి, వెలుతురు, అవసరమైన లైటింగ్, ఫ్యాన్ లు, టేబుల్స్, మంచినీరు, పరిశుద్ధ వాతావరణం, వాష్ రూమ్స్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా 10 పరీక్షలు రాసే విద్యార్థులకు పరీక్ష కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాడుగుల కృష్ణ ,మలిపెద్ది సతీష్ , దువ్వి శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గున్నారు.

అదుపుతప్పి ఆటో బోల్తా : మహిళ మృతి

విశాలాంధ్ర-వి.ఆర్. పురం : మండల పరిధిలోని రేఖపల్లి గ్రామ శివారు అన్నవరం గ్రామాల మధ్య మాయలమ్మ గుడి సమీపంలో సోమవారం ఉదయం సుమారు 9 గంటలు సమయంలో ఆటో అదుపుతప్పి బోల్తాపడటంతో ఆటోలో ప్రయాణిస్తున్న గుర్రంపేట గ్రామానికి చెందిన చిచ్చడి గౌరమ్మ (45) అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. సమాచారం తెలుసుకున్న స్థానిక ఎస్సై దుర్గాప్రసాద్ సంఘటనా స్థలానికి చేరుకొని, గౌరమ్మ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. అనంతరం మృతదేహాన్ని వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు కేసు దర్యాప్తు చేపట్టారు.

పేట్రేగిపోతున్న కానిస్టేబుల్ అప్పలనాయుడు భూ దందాలు

- ఉన్నతాధికారుల అండదండలతో మారణాయుధాలతో హల్‌చల్ చేస్తున్న పోలీస్

-పక్కా ఆధారాలున్నా కేసు నమోదు లో తాత్సారం చేస్తున్న స్థానిక పోలీసులు

విశాలాంధ్ర - చోడవరం: మండలంలోని గవరవరం గ్రామానికి చెందిన వంకల అప్పలనాయుడు విశాఖలోని ఏ.ఆర్. కానిస్టేబుల్ పని చేస్తూ పోలీస్ ఉన్నతాధికారుల అండదండలతో గ్రామంలో తన బంధువులతో కలిసి భూ దందాలు చేస్తున్నాడని సాక్షాత్తు పోలీస్ లే చెబుతున్నారు. మండల తహశీల్దార్, ఇతర రెవెన్యూ అధికారుల సమక్షంలో అమాయక రైతులపై కత్తితో విచక్షణా రహితంగా దాడి చేసి హత్యాయత్నం చేసినప్పటికి స్థానిక పోలీస్ స్టేషన్లో కేసు రిజిస్టర్ చేయకపోవడం విడ్డూరం. కానిస్టేబుల్ అప్పలనాయుడు గతంలో పోలీస్ బాస్ కు జీప్ డ్రైవర్ గా చేసిన పరిచయాన్ని పెంచుకుని భూ దందాలు, ప్రభుత్వ అధికారులను బ్లాక్ మెయిల్ చేస్తున్నాడని ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నాయి. ప్రభుత్వ విధులు నిర్వహిస్తున్న తహసీల్దార్ రెవెన్యూ అధికారులకు ఏ.సి.బి. సి.ఐ. తో ఫోన్ చేయించి అధికారులను బ్లాక్ మెయిల్ చేస్తూ భూ దందాలు చేస్తున్నాడని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ నెల ఒకటవ తేదీన గవరవరం లో జరిగిన సంఘటనలో తహశీల్దార్ ఎల్.తిరుమల బాబు మాకు అస్తమాను ఏ.సి.బి సి.ఐ.తో ఫోన్ చేయించి ఒత్తిడి చెయ్యడం సబబు కాదని చెప్పినప్పటికీ, కానిస్టేబుల్ అప్పలనాయుడు తన తీరు మార్చుకోలేదు. మండల తహశీల్దార్ మరియు మండల మెజిస్ట్రేట్ అధికారి కళ్ల ముందే అమాయక రైతులను కత్తి తో పొడిచి పారిపోయాడు. దీని పై మండల తహశీల్దార్ పోలీసులకు సమాచారం అందించినను, నేటి వరకు అప్పలనాయుడు పై కేసు నమోదు చేయకపోవడం గమనార్హం. భూ దందాలకు పాల్పడే కానిస్టేబుల్ అప్పలనాయుడుకు స్థానిక పోలీసులు కూడా సహకరిస్తున్నారు అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీని పై జిల్లా ఎస్పీ స్థాయి ఉన్నతాధికారులు విచారించి, న్యాయం చేయాల్సిందిగా భాదితులు డిమాండ్ చేస్తున్నారు.

తెలుగుదేశం పార్టీ నుండి ఇద్దరు సస్పెండ్

విశాలాంధ్ర-పాయకరావుపేట: పార్టీ నిబంధనలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారంటూ తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షుడు గొర్రెల రాజబాబు, మాజీ పట్టణ అధ్యక్షుడు మజ్జూరి నారాయణరావు లను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు నుండి ఆదేశాలు జారీ అయ్యాయి.

సంపూర్ణ పోషకాహారకంగా బాదములు

విశాలాంధ్ర-విశాఖ సిటీ: సంపూర్ణ పోషకాహారంగా బాదములు నిలుస్తాయని పలువురు ఆహార రంగ నిపుణులు వ్యాఖ్యానించారు. ఈనెల 7వ తేదీ అంతర్జాతీయ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా జరిగిన సదస్సులో వారు మాట్లాడుతూ ఆరోగ్యకరమైన ఆహార ప్రాధాన్యత కి గాను దీర్ఘకాలిక అంటువ్యాధులను నివారించడం కి గాను ఆల్మండ్స్ కీలకమైన పాత్ర పోషిస్తుందన్నారు. బాదములలో అత్యధిక ఫైబర్, ప్రొటీన్, ఆరోగ్యవంతమైన ఫ్యాట్స్, విటమిన్ ఈ, మెగ్నీషియం, పొటాషియం వంటివి ఆరోగ్యానికి అత్యంత కీలకం. దీనితో పాటుగా బాదములలో జింక్, రాగి, ఫోలేట్ మరియు ఐరన్ ఉన్నాయని, పలు అధ్యయనాలు వెల్లడించిన దాని ప్రకారం, బాదముల కారణంగా గుండె ఆరోగ్యం మెరుగుపరడటంతో పాటుగా కొలెస్ట్రాల్ స్థాయి తగ్గడం, బ్లడ్ షుగర్ స్థాయి నిర్వహించబడటం, బరువు నియంత్రణలో ఉండటం జరుగుతుందని చెప్పారు.

రాహుల్ గాంధీ పై అనర్హత వేటు వేయడం హేయమైన చర్య

యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు సూరిబాబు



విశాలాంధ్ర-చింతపల్లి : కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ పై అనర్హత వేటు వేయడం హేయమైన చర్య అని యువజన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కొ ర్ర సూరిబాబు అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ అల్లూరి జిల్లా లో ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు లక్కరాజు రామారావు ఆదేశాల మేరకు రాహుల్ గాంధీ పై, ఆయన ఎంపీ పదవిపై కక్షపూరితమైన అనర్హత వేటు వేయడం, అధికార నివాస గృహాన్ని కాళీ చేయించడాన్ని నిరసిస్తూ అల్లూరి జిల్లా వ్యాప్తంగా పోస్ట్ కార్డుల ఉద్యమం చేస్తామని అన్నారు. ఈ ఉద్యమాన్ని త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. 2024లో రాహుల్ గాంధీ ఖచ్చితంగా ప్రధానమంత్రి అవుతారని, ఈ దేశానికి కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటేనే దేశంలో ఉన్న పేద ప్రజలకు కష్టాల నుంచి విముక్తి ఉంటుంది కాబట్టి రాహుల్ గాంధీని ప్రధానిని చేసేంతవరకు ఈ ఉద్యమాన్ని కొనసాగిస్తామని ఆయన తెలిపారు.

ఎంసెట్ కోచింగ్ ప్రారంభం



విశాలాంధ్ర-జిమాడుగుల: అల్లూరి జిల్లా లో గల గురుకుల కళాశాలల్లో చదివే బాలురుకు జి. మాడుగుల ఏ పి ఆర్ కళాశాల నందు ఎంసెట్ కోచింగ్ ప్రారంభించినట్లు ప్రిన్సిపాల్ పారయ్య తెలియజేశారు. రంపచోడవరం ఐ టి డి ఏ పరిధిలో గల చింతూరు, జీలుగుమిల్లి. కే ఆర్ పురం, మారేడుమిల్లి, అడ్డతీగల, రంపచోడవరం మరియు పాడేరు ఐ టి డి ఏ పరిధి లో గల అరకు, పెదబయలు, జి మాడుగుల, చింతపల్లి, కొయ్యూరు కళాశాలల్లో ఎంపిక చేసిన 160 మంది విద్యార్థులకు మే 16 వరకు కోచింగ్ యివ్వనున్నట్లు ఆయన తెలియజేశారు.

మొదటిరోజు ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

విశాలాంధ్ర -జిమాడుగుల : మొదటిరోజు ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు సోమవారం నుంచి మొదలైన పదో తరగతి పరీక్షల్లో మండల కేంద్రంలో నాలుగు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు ఇందులో మొత్తం 597 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావలసి ఉండగా 593 మంది పరీక్షకు హాజరైనట్టు నలుగురు విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదని తొలి రోజు ప్రశాంతంగా ముగిసినట్టు అధికారులు వెల్లడించారు.

మానవత్వం చాటుకున్న ఎంపీపీ

విశాలాంధ్ర-పద్మనాభం : మండలంలోని ఈరోజు పదవ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద పరీక్షలు కు సిద్ధమవ్వగా భీమిలి మండలం మద్ది పేట గ్రామానికి చెందిన పేరిశెట్టి. చరణ్(16) అనే విద్యార్థికి పద్మనాభం జిల్లా పరిషత్ పాఠశాల కు పరీక్ష రాయడానికి వస్తుండగా మార్గమధ్యంలో ప్రమా దం జరిగి అతని ఎడమ చేయి విరిగిపోవడంతో ఏడుస్తూ ఉన్న బాలుడు వద్దకు విషయం తెలిసిన స్థానిక ఎంపీపీ కే రాంబాబు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని ఆ బాలుడును తన సొంత కారులో కృష్ణ అనే మరొక యువకుని సహాయంతో అందుబాటులో ఉన్న డాక్టర్ వద్దకు తీసుకొని వెళ్లి ప్రథమ చికిత్స చేయించి తానే స్వయంగా పరీక్ష కేంద్రం వద్దకు తీసుకొని వెళ్లి అధికారులకు విషయాన్ని తెలియచేసి కొంచం ఆలస్యమైనా అవిద్యార్థి పరీక్ష రాసి, ఇంటికి వెళ్లి తండ్రి శ్రీను విజయనగరం ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేయి%శీ%చ్చారు.సకాలంలో స్పందించిన ఎంపీపీ కె రాంబాబు కి అ బాలుడి తండ్రి శ్రీను కృతజ్ఞత తెలియజేసారు. అ బాలుడు తండ్రి టైలర్ గా జీవనం సాగిస్తు కుటుంబ పోషణచేస్తూదు.

సాయి నగర్ వాసుల నీటి సమస్య పరిష్కారం

2.5 లక్షల నిధులతో తాగునీటి కల్పన : సర్పంచ్ పుష్పలత

విశాలాంధ్ర -చింతపల్లి : మండల కేంద్రంలో సాయి నగర్ వాసుల నీటి సమస్య ఎట్టకేలకు పరిష్కారం అయింది. త్రాగునీటి ఎద్దడి నివారణకు పంచాయతీ పాలకవర్గం నడుంబిగించింది. ఇందులో భాగంగా స్థానిక సాయి నగర్ వీధిలో నీటి సమస్యతో అల్లాడుతున్న ప్రజల దాహార్తిని తీర్చేందుకు పంచాయతీ ప్రత్యేక నిధులు రూ. 2.5 లక్షల నిధులతో బోరు నిర్మించి, కుళాయిలు ఏర్పాటు చేసి స్థానిక ఎంపీపీ కోరాబు అనూష దేవి, జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య, గ్రామీణ నీటిపారుదల శాఖ అధికారిణి గడుతూరి స్వర్ణలత ల చేతుల మీదుగా సర్పంచ్ దురియా పుష్పలత లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకొని సాయి నగర్ వాసుల నీటి సమస్యను పరిష్కరించేందుకు పంచాయతీ నిధులు వెచ్చించి బోర్ వెల్ తోపాటు వీధి కులాయిలు ఏర్పాటు చేసి నేడు లాంఛనంగా ప్రారంభించడంతో సాయి నగర్ వాసుల నీటి సమస్య పరిష్కరించ గలిగామన్నారు. దీంతో సాయి నగర్ వాసులు హర్షం వ్యక్తం చేశారు.

జివిఎంసిలో “స్పందన”కు 101 వినతులు



విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం : జివిఎంసి ప్రధాన కార్యాలయంలో మీటింగ్ హాలు నందు “స్పందన” కార్యక్రమంను జివిఎంసి కమిషనర్ పి రాజా బాబు ఆదేశాల మేరకు అదనపు కమిషనర్ ఎన్ ఎస్ వర్మ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ “స్పందన” కార్యక్రమంలో ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులు స్వీకరించామని వాటిలో ఒకటవ జోన్ కు 1, రెండవ జోన్ కు 11, మూడవ జోన్ కు 15, నాల్గవ జోన్ కు 7, ఐదవ జోన్ కు 22, ఆరువ జోనుకు 29, ఎనిమిదివ జోన్ కు 6, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 10 ఫిర్యాదులు, మొత్తము 101 ఫిర్యాదులు వచ్చాయన్నారు. వీటిలో పరిపాలన %ు% అక్కౌంట్స్ కు 1, రెవెన్యూ నకు 12, ప్రజారోగ్యానికి 9, టౌన్ ప్లానింగ్ కు 49, ఇంజినీరింగ్ కు 17, హార్టికల్చర్ కు 1, యుసిడికి 12 ఫిర్యాదులు వచ్చాయి. వాటిని పరిశీలించి ఈ ఫిర్యాదులను 03 రోజులలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ప్రతివారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో జరుగుతున్న “స్పందన” కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరిస్తున్న వినతులు, సలహాల అంశాలపై ఆయా విభాగాధిపతులు చేపట్టిన చర్యలకు సంబంధించి వివరాలతో కూడిన సమాచారంతో..., ఆ తరువాత వారం వచ్చే “స్పందన” కార్యక్రమానికి ముందుగా సమర్పించవలసిన వివరాలుతో ఆయా విభాగాధిపతులు సిద్ధం చేయాలని తెలిపారు. ఆయా వివరాలను తరువాత వారంలో సమర్పించడం వలన నిర్ణీత సమయంలో ఎన్ని సమస్యలు పరిష్కారం అవుతున్నాయో తెలుసుకోవడానికి వీలుగా ఉంటుందని సూచించారు.

వైసీపీని వీడి జనసేనలోకి మూకుమ్మడి చేరిక

జనసేనలో నూతనోత్సాహం



విశాలాంధ్ర-జి.మాడుగుల: మండలంలోని భీరం గ్రామ పంచాయితీ ఏమారాజు కోడపల్లి గ్రామం గతంలో వైసీపీ కి కంచుకోట కానీ ఈ రోజు జనసేనపార్టీ లోకి మూకుమ్మడిగా గ్రామస్తులు చేరడం జనసేనపార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్నిచ్చింది. వివరాల్లోకి వెళ్తే తల్లే త్రిమూర్తి ఆధ్వర్యంలో ఏమారాజు కోడపల్లి గ్రామంలో జనసేన సమావేశం నిర్వహిస్తూ ముఖ్య అతిధిగా అరకు పార్లమెంట్ ఇన్చార్జ్ డా॥గంగులయ్యని ఆహ్వానించారు. సమావేశంలో సందర్భంగా గంగులయ్య మాట్లాడుతూ రాజకీయాలు గిరిజన ప్రజలకు అస్తిత్వం తో సంబందముండే ప్రధానహక్కు, సంక్షేమం, అభివృద్ధి సాధించాలంటే రాజ్యాధికారం నిజాయితీ, నీతి ఉన్న నాయకులు చేపట్టాలి గడిచిన 75 సంవత్సరాలు స్వాతంత్ర్యం తర్వాత అనేక ఒడిదుడుకులకు గురైన అధివాసి ప్రాంతం నిత్యం సమస్యలతో సతమతమవుతూనేఉంది గతంలో పాలించిన వివిధ రాజకీయపార్టీల నాయకులు బావప్రకటన స్వేచ్ఛని గౌరవంగా తమ హక్కుగా భావించి సక్రమంగా గిరిజన జాతికొరకు వినియోగించలేదు. అలా అని ప్రస్తుత నాయకులు కూడా తమ హక్కుని తాము ధైర్యంగా అడగలేక పోతున్నారు. అమాయక గిరిజనులమైన మనం కూడా చట్ట సభల్లోకి అటువంటి నాయకులని ఎంచుకోవడం మన దౌర్భాగ్యం.మైదాన ప్రాంతాలతో పోల్చిచూస్తే మనం ఎంత వెనకబాటులో ఉన్నామో మనకు తెలుస్తుంది. నేటి రాజకీయాలు విలువలు లోపించాయని, ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని నమ్మడం గిరిజనులు గా మనం చేసిన పెద్ద పొరపాటని నేడు మన గిరిజన అస్తిత్వానికి చేటు తెచ్చి గిరిజన జాతిని నిర్వీర్యం చేయాలనే దురలోచనతో ఉన్నదని, ప్రస్తుత ప్రభుత్వంని నమ్మినందుకు గిరిజన నిరుద్యోగులకు చాలా పెద్ద మోసమే చేసిందని జీవో నెం 3,రద్దుచేస్తే పిల్ వెయ్యలేదు, జీసీసీ నిర్వీర్యం చేసి రైతుల్ని మోసం చేసింది ,ఆరోగ్య కార్యకర్తలను తొలగించి ఆశ్రమ పాఠశాల విద్యార్థుల చావుకు కారణమయ్యింది. ప్రతిభగలా విద్యార్థులను బెస్ట్ ఎవైలబుల్ స్కూల్స్ తొలగించి విద్యావ్యవస్తని నాశనం చేసింది. కులాల చిచ్చు పెట్టి ప్రభుత్వ సైట్స్ లో నుంచి కులాల తొలగింపు చేసింది. మొన్న 24.03 లో బోయా వాల్మీకి, బెంతుఒరియా కులాలను ఎస్టీ జాబితాలో చేర్చాలని తీర్మానం చేసి మన అస్తిత్వంపై దాడి చేసింది. ఇలా ఉంటే గతంలో పాలించిన ప్రతిపక్ష పార్టీ కూడా ఇదే తరహా మోసం చేసిందని గిరి జన అభివృద్ధికి ఇప్పు డు మార్పుకోసం పాటు పడే రాజకీయాలు అవసరమని ఈ రెండు ప్రధాన పార్టీలు కూడా దారుణంగా మనల్ని వంచించింది కాబట్టి ప్రజలారా మన మంతా ఒక ఆలోచన చెయ్యాలి జనసేనపార్టీని ఆదరించాలన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులంతా డా..గంగులయ్యచే జనసేనపార్టీ కండువా కప్పుకుని జనసేనపార్టీలో చేరారు ఇలా గ్రామస్తులందరు చేరడంతో జనసేనపార్టీ మండల నాయకులు ఆశ్చర్యాన్ని గురయ్యారు . ఇలా ఒక గ్రామం మొత్తం చేరడం ఎంతో సంతోషంగా ఉందని మార్పు రావడానికి ఇదొక ఉదాహరణ గా నిలుస్తుందన్నారు కచ్చితంగా జనసేనపార్టీ గెలుపే లక్ష్యంగా మేమంతా పనిచేస్తామనిగ్రామస్తులు తెలపడంతో డా.గంగులయ్య గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలియజేశారు. సమావేశంలో జి.మాడుగుల మండల అధ్యక్షులు,భీమన్న,కార్యనిర్వాహక అధ్యక్షులు మసాడి సింహాచలం,తల్లే త్రీమూర్తులు,లీగల్ సెల్ ఇన్చార్జ్,కిల్లో రాజన్, రమణ,సోమన్న, పండన్న, నాగేశ్వరరావు, భానుప్రసాద్, మండల నాయకులు గ్రామస్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.